తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :256 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 30 సోమవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur







## వలసల చిచ్చు.. ఇమిగ్రేషన్ విధానంపై రెండు వర్గాలుగా చీలిన ట్రంప్ టీమ్

ప్రతిభ ఆధారిత వలస విధానానికి ఎలాన్ మస్క్, శ్రీరామ్ కృష్ణన్, వివేక్ రామస్వామి మద్దతు

వారి ముగ్గురిపై ట్రంప్ మద్దతుదారుల విమర్శలు



**వాషింగ్టన్, డిసెంబర్ 28:తెలుగు వెలుగు ప్రతినిధి**

అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శిబిరంలో చిచ్చు రేగింది. వలస విధానాలపై ఆయన అనుచరులు రెండుగా చీలారు. ప్రతిభ ఆధారిత వలస విధానానికి ఒక వర్గం మద్దతు ఇవ్వగా, కఠినమైన వలస విధానాలను అమలు చేయాలని మరో వర్గం వాదిస్తున్నది. కృత్రిమ మేధపై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వైజర్‌గా భారత సంతతికి చెందిన శ్రీరామ్ కృష్ణన్‌ను నియమించిన నాటి నుంచి ఈ వివాదం మొదలయ్యింది. ఇతర దేశాల నిపుణులకు ఇచ్చే గ్రీన్‌కార్డులపై పరిమితులు తొలగిస్తే బాగుంటుందని శ్రీరామ్ కృష్ణన్ అభిప్రాయపడటం వివాదానికి ఆజ్యం పోసింది.

**వారిని పార్టీ నుంచి తొలగించండి: మస్క్**

ట్రంప్‌కు కీలక మద్దతుదారుగా ఉన్న ఎలాన్ మస్క్ సైతం ప్రతిభ గల ఇతర దేశాల నిపుణులకు అమెరికా వీసాలు దక్కాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మస్క్ అభిప్రాయానికి ట్రంప్ శిబిరంలోని భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి మద్దతు ఇచ్చారు. వీరిపై పలువురు రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు విమర్శలు గుప్పించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మస్క్.. ద్వేషపూరిత, జాత్యాంహంకారం కలిగిన మూరు?లను పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం ప్రకటన

మంత్రి కోమటిరెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి ఫోన్

కోమటిరెడ్డిని ఫోన్ లో అభినందించిన రేవంత్ రెడ్డి

మీ కృషి వల్లేనంటూ బదులిచ్చిన కోమటిరెడ్డి

రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్)

తెలుగు వెలుగు ప్రతినిధి

వివరాలు 2లో





## ల్యాండింగ్ గేర్ వైఫల్యంతోనే ప్రమాదం.. 179 మంది మృతి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దక్షిణ కొరియాలోని ముయాన్ ఎయిర్‌పోర్టులో ఘోర విమాన ప్రమాదం జరిగింది. థ్యాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి ముయాన్‌కు వచ్చిన బెజూ ఎయిర్ ఫ్లైట్‌కు చెందని 7సి2216 బోయింగ్ విమానం ల్యాండ్ అవుతుండగా అదుపుతప్పింది. రన్‌వేపై రక్షణ గోడను ఢీకొని పేలిపోయింది. భారీగా మంటలు చెలరేగాయి.

వివరాలు 2లో

## డిగ్రీ చదివిన ఆడపిల్లలకు స్కూటీల పంపిణీ ఏమైంది..? ఎమ్మెల్సీ కవిత

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిమాలిన హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.

వివరాలు 2లో



## రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది





భట్టి విక్రమార్క

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రైతు భరోసా ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీని నెరవేరుస్తామని అన్నారు. సచివాలయంలో రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన మంత్రులు, కమిటీ సభ్యులైన తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందజేసేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై రెండు గంటల పాటు కసరత్తు చేశారు. రైతుబంధు పథకం ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు అందించిన తీరు.. కేబినెట్ సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన సమయంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారాన్ని విశ్లేషించారు.ఎన్ని ఎకరాలకు రైతు భరోసా అమలు చేయాలనే విషయంపై కేబినెట్ సబ్ కమిటీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది.

వివరాలు 2లో

## కృత్రిమ మేధతో మానవ మనుగడకు ముప్పు..

ఏఐ గాడ్‌ఫాదర్ హింటన్ ఆందోళన

దాని అభివృద్ధిపై ప్రభుత్వ నియంత్రణ అవసరం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28: తెలుగు వెలుగు ప్రతినిధి**



రానున్న 30 ఏండ్లలో కృత్రిమ మేధ(ఏఐ) కారణంగా మానవ మనుగడకు ముప్పు ఏర్పడ వచ్చని ఏఐకి గాడ్ ఫాదర్‌గా పిలుచుకునే బ్రిటిష్-కెనడియన్ కంప్యూటర్ సైంటిస్టు ప్రొఫెసర్ జెఫ్రీ హింటన్ ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న మూడు దశాబ్దాలలో ఏఐ కారణంగా మానవ మనుగడకే ముప్పు ఏర్పడే అవకాశాలు 10 నుంచి 20 శాతం వరకు ఉన్నాయని ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమానం పొందిన హింటన్ తెలిపారు. బీబీసీ రేడియో 4కి చెందిన టుడే ఇంటర్వ్యూలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గతంలో మానవ మనుగడకు ఏఐతో వచ్చే ముప్పును 10 శాతంగా అంచనా వేసిన హింటన్ ఇప్పుడు దాన్ని 20 శాతానికి పెంచడం గమనార్హం.ఏఐతో సంభవించే ముప్పు గురించి మీ అంచనాలో మార్పు ఏమైనా ఉందా అన్న ప్రశ్నకు హింటన్ సమాధానమిస్తూ

వివరాలు 2లో

## సంక్రాంతి తర్వాత మహోద్యమమే..

కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రమంత్రి బండి సంజయ్ అల్టిమేటం

**తెలుగు వెలుగు ప్రతినిధి**



సంక్రాంతి లోపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన మహోద్యమం చేస్తామని అల్టిమేటం జారీ చేశారు.

వివరాలు 2లో

## మంత్రి కోమటిరెడ్డికి ఆ అర్హత లేదు..

బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ కీలక వ్యాఖ్యలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి, ముందుచూపుతో రీజినల్ రింగు రోడ్డు (ట్రిపుల్ఆర్) ఆలోచన చేశామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి వచ్చే పది జాతీయ రహదారులను అనుసంధానించేలా ట్రిపుల్ఆర్ అలైన్‌మెంట్ రూపొందించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణామంత్రి నితిన్ గడ్కరీతో కేసీఆర్, తాను బీఆర్ఎస్ ఎంపీలతో కలిసి అనేక సందర్భాల్లో చర్చించామని, అనుమతులు పొందామని గుర్తుచేశారు.ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) తరహాలో సుమారు 300 కిలో మీటర్ల మేర

వివరాలు 2లో

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## నిరుద్యోగుల సమస్యలపై నోరు మెదపరేం?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే విద్యారంగం భ్రష్టుపట్టిపోయింది. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు కలుషితాహారం తిని ప్రాణాలు కోల్పోతున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో గురుకులాల్లో సీటు రావటాన్ని గొప్పగా భావించిన తల్లిదండ్రులు ఇప్పుడు మాత్రం వాటి పేరు ఎత్తితేనే భయపడతున్నారు. రాష్ట్రంలో ఏదో ఒకచోట కలుషితాహారం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవటం పరిపాటిగా మారింది.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన విద్య అందించటం వల్ల గురుకులాల విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షా పోటీల్లో విజయం సాధించారు. ఆ స్ఫూర్తిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసింది. బడ్జెట్ కేటాయింపుల్లో మిగతా రాష్ట్రాలు విద్యారంగానికి సగటున 14.8 శాతం నిధులు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందులో సగం అంటే 7.6 శాతం మాత్రమే కేటాయించింది. బలమైన జాతిని నిర్మించటానికి నేటి విద్యార్థులే ముఖ్యమన్న విషయాన్ని ఈ ప్రభుత్వం మర్చిపోయింది. అధికారంలోకి వస్తే ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామన్న రేవంత్ రెడ్డి%ాా% ఇప్పటివరకు గత ప్రభుత్వంలో వచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇవ్వటానికే పరిమితమయ్యారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల నియామకాలు పూర్తి చేస్తామన్న ఆయన ఇప్పుడు మాత్రం 30 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు విడుదల చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ లాంటి వారిని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ గల్లీల్లో తిప్పి మరీ ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం నియామకాల మీద నోరు మెదపట్లేదు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భృతి ఇస్తామన్న కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీలు కాగితాల మీదే మిగిలిపోయాయి.

తెలంగాణ డిగ్రీ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఇవ్వాల్సిన రూ.5,900 కోట్ల బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నాణ్యమైన విద్యను విద్యార్థులు అందుకోలేకపోతున్నారు. ఈ సంవత్సర కాలంలో చాలా కాలేజీలు మూతపడటం రాష్ట్రంలోని విద్యారంగం దుస్థితికి నిదర్శనం. గత పదేండ్లలో తెలంగాణలో విద్యాసంస్థల సంఖ్య భారీగా పెరగగా.. ఈ ఒక్క ఏడాదిలోనే అనేక ఫార్మా, డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీలు మూతపడ్డాయి. వాటికి రావాల్సిన బకాయిలను విడుదల చేయటంలో రేవంత్ ప్రభుత్వం చేస్తున్న తాత్సారమే దీనికి కారణం.

జాతీయ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లో తెలంగాణ నుంచి ఏ ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా టాప్- 100లో స్థానం పొందలేకపోయింది. విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇక సర్వశిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న సిబ్బంది కూడా సమ్మె బాటపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు మెస్ ఫీజులను విడుదల చేయటానికి కూడా రేవంత్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. సుమారు 13 లక్షల మంది విద్యార్థులు తమకు రావాల్సిన స్కాలర్‌షిప్ కోసం ఎదురుచూస్తున్నారు. అధికారపేక్షతో అలవికాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకమైన విద్యా శాఖను భ్రష్టుపట్టిస్తున్నది. ఇప్పటి వరకు విద్యా శాఖ మంత్రిని నియమించకుండా ముఖ్యమంత్రి తన దగ్గరే ఆ శాఖను ఉంచుకోవటం సరికాదు. ఇప్పటికైనా సమర్థులకు ఆ శాఖను కేటాయించి విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.

ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను తిరిగి అమల్లోకి తీసుకువస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పెండింగ్ డీఏలను విడుదల చేయాల్సి ఉన్నా పట్టించుకోవట్లేదు. ఉద్యోగులు 51 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ కోసం ఎదురుచూస్తున్నారు. హెల్త్‌కార్డులు, బీమా సౌకర్యాలు సరిగా అందట్లేదు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా ఈ ప్రభుత్వం ఏ మాత్రం కనికరం చూపించట్లేదు. గత ప్రభుత్వంపై నిరాధర ఆరోపణలు చేసి పదవులు పొందిన నాయకులు ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నోరు మెదపట్లేదు. ఇప్పటికైనా తెలంగాణ బుద్ధిజీవులు, విద్యావేత్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నది.

### రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి

## కేంద్రం ప్రకటన

మొదటి పేజీ తరువాయి

ఉత్తర భాగం నిర్మాణానికి టెండర్ల ప్రక్రియకు కేంద్రం ప్రకటన చేయడం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆర్ఆర్ఆర్ పనులకు కీలక ముందడుగు పడడంతో... మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. అందుకు కోమటిరెడ్డి బదులిస్తూ... మీ చొరవ, కృషి, సహకారం, సలహాలతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మీ సహకారం వల్ల తిరిగి ప్రారంభమైందని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

### డిగ్రీ చదివిన ఆడపిల్లలకు స్కూటీల పంపిణీ

## ఏమైంది..?

మొదటి పేజీ తరువాయి

డిగ్రీ చదివిన ఆడబిడ్డలకు స్కూటీలు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, ఇప్పుడా హామీ సంగతి ఏమైందని ఆమె ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వలేదని, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వలేదని ఆమె ఫైరయ్యారు.అదేవిధంగా మైనారిటీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కారు అమలు చేయలేదని కవిత ఆరోపించారు. బీరాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటివరకు పెన్షన్‌లను కూడా పెంపు చేయలేదని విమర్శించారు. మనం ఊరుకుంటే ప్రభుత్వం కదలదని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు.విద్యార్థులు, రైతులు, మహిళలు, ఉద్యోగులు ఇలా ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కవిత మండిపడ్డారు. పీపుల్స్ ఫ్రెండ్లీ పోలిసింగ్ పోయి రాష్ట్రంలో కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్ జులుం నడుస్తున్నదని, కేసీఆర్ ప్రవేశపెట్టిన మంచి పథకాలను ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు.

## సంక్రాంతి తర్వాత మహోద్యమమే..

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడిపోతున్నారని బండి సంజయ్ అన్నారు. కాలేజీ యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి వచ్చిందని.. దీంతో ఫీజులు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని చెప్పారు. సంక్రాంతిలోపు బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని అల్టిమేటం జారీ చేశారు.అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ మండిపడ్డారు. ఇప్పటివరకు 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి.. 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులు ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు.యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇస్తామని మాట తప్పిందన్నారు. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.48 వేలు బకాయి పడిందని.. బకాయి పడ్డ ఆ డబ్బును వెంటనే నిరుద్యోగులకు ఇవ్వాలని సూచించారు. అలాగే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**మన్మోహన్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అని బండి సంజయ్ విమర్శించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న పదేళ్లు సూపర్ ప్రధానిగా సోనియాగాంధీ కొనసాగుతూ రబ్బర్ స్టాంప్‌గా మార్చేసిందని ఆరోపించారు. అలాగే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాప్రతినిధ్యం చట్టంలోని నిబంధనలను సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొస్తే.. ఆ ఆర్డినెన్స్ కాపీలను రాహుల్ గాంధీ చింపివేసి మన్మోహన్‌ను దారుణంగా అవమానించారని అన్నారు. కానీ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించి ఆయనకు ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు సిద్ధమైందని తెలిపారు. మాజీ ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహరావు అంత్యక్రియలను ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీకి.. మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు.

### రేవంత్‌రెడ్డి పాలనా వైఫల్యం వల్ల పోలీసులు

## నైపుణ్యాలు కోల్పోతున్నారు: హరీశ్‌రావు

తెలుగు వెలుగు ప్రతినిధి



రేవంత్ రెడ్డి పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని, క్రైమ్ రేటు పెరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో గతేడాదితో పోలిస్తే క్రైమ్ రేటు 22.5 శాతం పెరిగిందని తెలిపారు. మహిళలపై అత్యాచారాలు 28.94 శాతం పెరిగాయన్నారు. ఏడాదిలోనే 2,945 కేసులు అంటే.. సగటున రోజుకు 8 కేసులు నమోదవుతున్నాయని అన్నారు. 82 మంది మైనర్ బాలికలపై అఘాయిత్యాలు జరగడం సిగ్గుచేటు అని విమర్శించారు. మహిళలకు భద్రత కల్పించడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత లేదని అన్నారు.హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నాలుగు నెలల క్రితం విశ్రాంత బ్యాంకు మేనేజర్ గంగారెడ్డి, ఆయన భార్య జంట హత్య, బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్య కేసులో కూడా ఇప్పటివరకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో 163కి పైగా ప్రధాన కేసులు ఇప్పటికీ పరిష్కారం కాలేదని హరీశ్‌రావు తెలిపారు. రూ.10కోట్ల విలువైన ఆర్థిక మోసాలకు సంబంధించి రికవరీ జరగలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో నేరాల గుర్తింపు రేటు 31 శాతం ఉందని అన్నారు. ఇది బిహార్ (39 శాతం) వంటి రాష్ట్రాలతో పోటీపడే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా భద్రత పూర్తిగా దిగజారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పాలనా వైఫల్యం వల్ల తెలంగాణ పోలీసులకు ఉన్న మంచి నైపుణ్యాన్ని, శక్తిని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడానికి సీఎం రేవంత్ రెడ్డే కారణమని చెప్పారు. ప్రజా భద్రత గురించి చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు, రాజకీయ దాడులకు పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారని, సోషల్‌మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తే వేధింపులకు గురిచేస్తారని, ఆఖరికి పేరు మరిచిపోతే కూడా కేసులు పెట్టి వేధిస్తారని విమర్శించారు.ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు పోలీసులను వాడుకోకుండా ప్రజల భద్రత కోసం లా అండ్ ఆర్డర్ సంరక్షణ కోసం పోలీసు శాఖను వాడితే బాగుంటుందని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో క్రైమ్ రేటు తగ్గించడానికి మెరుగైన లా అండ్ అర్డర్ నిర్వహించేందుకు ప్రభుత్వం సకాలంలో పోలీసు శాఖకు బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖను బలోపేతం చేయాలని సూచించారు. చిల్లర రాజకీయాల కంటే ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని పెంచాలని, వేగవంతమైన న్యాయాన్ని అందించాలని సూచించారు. అంతేకానీ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ఉపయోగించుకోకూడదని చెప్పారు.

### ల్యాండింగ్ గేర్ వైఫల్యంతోనే ప్రమాదం..

## 179 మంది మృతి

మొదటి పేజీ తరువాయి

దీంతో విమానంలోని 179 మంది సజీవదహనమయ్యారు. మరో ఇద్దరు మాత్రమే ప్రాణాలతో బయపడ్డారు. ఘటనా సమయంలో విమానంలో 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది సహా మొత్తం 181 మంది ఉన్నట్లు జెజూ విమానయాన సంస్థ ప్రకటించింది. కాగా, విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించిన సమయంలో ల్యాండింగ్ గేర్ సమస్యతోనే ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఈ ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం రన్‌వేపై ల్యాండ్ అవుతున్న సమయంలో ముందు చక్రం తెరుచుకోకపోవడంతో విమానం రన్‌వేకు తగిలింది. ఈ క్రమంలో విమానం అదుపు తప్పి రన్‌వే పక్కన ఏర్పాటు చేసిన కాంక్రీటు గోడను ఢీకొట్టడంతో విమానంలో ఇంధనం ఒక్కసారిగా మండిపోయి మంటలు వ్యాపించాయని తెలిపారు. దట్టమైన నల్లని పొగలు ఆ ప్రాంతమంతా వ్యాపించాయి. 32 అగ్ని మాపక ట్రక్కులు, హెలికాప్టర్లు హుటాహుటిన అక్కడి చేరుకుని మంటలను అదుపు చేశాయి. అయితే అప్పటికే అంతా మృత్యువాతపడ్డారు. ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగతా అందరూ చనిపోయినట్లు నట్లు అధికారులు వెల్లడించారు. వారిలో 173 మంది దక్షిణ కొరియాకు చెందినవారు కాగా, ఇద్దరు థాయ్ జాతీయులని తెలిపారు.ఈ ప్రమాదంపై తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ మోక్ స్పందించారు. తక్షణమే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, ప్రమాదం నేపథ్యంలో ముయాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అన్ని విమానాల రాకపోకలను రద్దు చేశారు.

## కృత్రిమ మేధతో మానవ మనుగడకు ముప్పు..

మొదటి పేజీ తరువాయి

అది 10 శాతం నుంచి 20 శాతానికి పెరిగిందని జవాబిచ్చారు. ఏఐతో తలెత్తే ముప్పు పెరిగే అవకాశం ఉందా అని ప్రశ్నించగా మన కన్నా ఎక్కువ మేధను మనం గతంలో ఎన్నడూ ఎదుర్కొనలేదని ఆయన చెప్పారు. ఏఐ వ్యవస్థలను ఆయన తల్లిగా, వాటిని నియంత్రించే మానవులను పిల్లలుగా ఆయన అభివర్ణించారు. నియంత్రణ లేని ఏఐ అభివృద్ధి వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి స్వేచ్ఛగా మాట్లాడేందుకు 2023లో గూగుల్ సంస్థ నుంచి హింటన్ బయటకు రావడంతో ఈ టెక్నాలజీకి సంబంధించి ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలు మొదటిసారి బహిర్గతమయ్యాయి.ఏఐ అభివృద్ధి శరవేగంగా జరుగుతుండడంపై స్పందిస్తూ ఈ స్థాయిలో ఈ రోజు ఇలా ఉంటుందని తాను ఊహించలేదన్నారు. మనుషుల కన్నా ఏఐ వ్యవస్థలు మరింత తెలివైనవిగా మారతాయన్న ఏఐ రంగ నిపుణుల అంచనాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ రంగంలో జరుగుతున్న అభివృద్ధి తాను ఊహించిన దానికన్నా చాలా వేగంగా ఉందని, దీనిపై ప్రభుత్వ నియంత్రణ అత్యంత అవసరమని హింటన్ స్పష్టం చేశారు. బడా కంపెనీలు ఏఐ అభివృద్ధిలో జాగ్రత్తలను పట్టించుకోవని చెప్పారు. భద్రతకు సంబంధించి ప్రభుత్వ నియంత్రణే ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

## రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి

ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులకు రైతు భరోసా అనర్హులుగా ప్రకటించాలని సూచనప్రాయ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోసారి రైతు భరోసాపై సమావేశం కావాలని నిర్ణయించింది.కాగా, సబ్‌కమిటీ భేటీ అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఏడాది పాటు శ్రమించినా అనుకోని ప్రకృతి విపత్తులతో పండిన పంట చేతికి వస్తుందో రాదో అని భయాలు నిత్యం రైతులను వెంటాడుతున్నాయని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. అందుకే పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. పంటలకే కాదు రైతు కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు రైతు బీమా పథకం కింద రైతుల పక్షాన ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందన్నారు.2024-25 లో రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. 2023-24 ఏడాదికి గాను ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం 80.10 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తం 133.5 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డికి ఆ అర్హత లేదు..

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ట్రిపుల్‌ఆర్ నిర్మిస్తే వేల కోట్ల తెలంగాణ ప్రజల ధనం ఖర్చవుతుందని నాడు కేసీఆర్ భావించారని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ తెలిపారు. తెలంగాణ ప్రజల ధనం ఖర్చు కాకుండా, కేంద్ర నిధులతో రోడ్డు నిర్మించేలా ప్రణాళికలు రూపొందించామని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు వచ్చే సుమారు పది జాతీయ రహదారులను అనుసంధానించేలా కేంద్ర ప్రభుత్వ నిధులతో ట్రిపుల్‌ఆర్ నిర్మించాలని నాడు ముందుచూపుతో కేసీఆర్ ఆలోచన చేశారని తెలిపారు. నాగ్‌పూర్, భూపాలపట్నం, భద్రాచలం, విజయవాడ, బెంగళూరు, బెల్గాం, ముంబై, నాందేడ్, మెదక్-పిట్లం, రాజీవ్ రహదారి.. ఇలా మొత్తం పది ముఖ్యమైన జాతీయ రహదారుల వాహనాలు నగరంలోకి రాకుండానే గమ్యస్థానాలకు వెళ్లేలా హైవేల అనుసంధానంతో ట్రిపుల్‌ఆర్ నిర్మించాలని నిర్ణయించారని పేర్కొన్నారు.మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్??పోర్టు, హైవేస్ (మోర్త్?) అధికారులను ఢిల్లీ నుంచి తీసుకొచ్చి వారితో అనేకసార్లు అలైన్‌మెంట్‌పై నాటి సీఎం కేసీఆర్ చర్చించారని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ గుర్తుచేశారు. అనేక చర్చల అనంతరం ఉత్తర భాగానికి చెందిన ట్రిపుల్‌ఆర్ నిర్మాణానికి అనుమతులు లభించాయని తెలిపారు. దక్షిణ భాగానికి సైతం కేసీఆర్ హయాంలోనే ప్రణాళికలు జరిగాయని, ఈలోపు ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రతిపాదనలు ఆగాయని పేర్కొన్నారు. కానీ, కేసీఆర్ ప్రభుత్వం ఏమీ చేయలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించడం తగదని హితవుపలికారు. ఆ మాటలు అనే అర్హత కోమటిరెడ్డికి లేదని, ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు తెలిపారు.ముందున్న ప్రభుత్వాలు తలపెట్టిన పనులు కొనసాగించడం తదుపరి వచ్చే ప్రభుత్వ బాధ్యత అని, పంతాలకు పోకుండా నాటి ట్రిపుల్‌ఆర్ పనులను కొనసాగిస్తున్నందుకు సంతోషమని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ తెలిపారు. అదే సందర్భంలో ఉత్తర భాగం పనులకు టెండర్లు పిలువడంతోనే ఆపకుండా త్వరగా పూర్తిచేయడంతోపాటు దక్షిణ భాగం పనులకు సంబంధించిన అనుమతులు కూడా తీసుకురావాలని రేవంత్ సర్కార్‌ను డిమాండ్ చేశారు.

### ఈ బుల్లెట్ రైలు వేగం

## గంటకు 450 కి.మీ..

**సరికొత్త రైలును ప్రపంచానికి పరిచయం చేసిన చైనా**

**తొందర్లోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడి**

**ఇంజన్ పరీక్షల్లో 453 కి.మీ. వేగం అందుకుందని వివరణ**

తెలుగు వెలుగు ప్రతినిధి



అత్యంత వేగంతో దూసుకుపోయే సరికొత్త బుల్లెట్ రైలును చైనా తయారుచేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న బుల్లెట్ రైళ్లతో పోలిస్తే తాజాగా తయారుచేసిన రైలు వేగం చాలా ఎక్కువని తెలిపింది. సీఆర్ 450గా వ్యవహరిస్తున్న ఈ బుల్లెట్ రైలు గంటకు 450 కి.మీ. వేగంతో దూసుకెళుతుందని వివరించారు. ఈ రైలును ఆదివారం బీజింగ్ లో అధికారులు పరీక్షించి చూశారు. ఇంజిన్ పరీక్షలో గంటకు 453 కి.మీ. వేగం అందుకుందని వెల్లడించారు.సీఆర్ 450 అందుబాటులోకి వచ్చాక ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వాణిజ్య రైలుగా నిలుస్తుందని అధికారులు చెప్పారు. బీజింగ్ నుంచి షాంఘైకి ప్రస్తుతం నాలుగు గంటల సమయం పడుతుండగా.. సీఆర్ 450 రైలులో కేవలం రెండున్నర గంటల్లోనే చేరుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ రైలు బాడీ బరువు కేవలం 10 టన్నులు మాత్రమే. ప్రస్తుతం సీఆర్400 మోడల్ కంటే ఇది 12 శాతం తక్కువ. విద్యుత్తును కూడా 20 శాతం తక్కువగానే వినియోగించుకుంటుందని చెప్పారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి

# కొవ్వతులతో ఘన నివాళులు

## -వారి మరణం పార్టీ కి తీరని లోటు

### గుర్రం వాసు, యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 29**




మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, అల్గునూర్ లో యువజన కాంగ్రెస్ తిమ్మాపూర్ మండల ఉపాధ్యక్షులు ఎలుక శ్రీధర్ ఆధ్వర్యం లో యువజన కాంగ్రెస్ నాయకులు కొవ్వత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుర్రం వాసు మాట్లాడుతూ దేశం మహెూన్నతమైన నాయకుడ్ని కోల్పోయిందని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని అన్నారు. డా.మన్మోహన్ సింగ్ కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. రిజర్వు బ్యాంకు చైర్మన్ గా, ఆర్థికమంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని పేర్కొన్నారు. భారతదేశ చరిత్ర పుటలలో డా.మన్మోహన్ సింగ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దశ, దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. సరళీకృత ఆర్థిక విధానాల రూపకల్పన చేసి ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని ఆర్థిక శక్తిగా మార్చిన ఘనత ఆయనదేనని అన్నారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత ఒక్క మన్మోహన్ సింగ్ గారిదే అని, దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిది అని అన్నారు. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనది. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి డా .మన్మోహన్ గారు, సహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవారు. డా. మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అని అన్నారు. దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయిందని ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాల్లపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్, మానకొండూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మహేష్ చంద్ర, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో విశేష పూజలు

**తెలుగు వెలుగు డిసెంబర్ 29 శంకర్‌పల్లి**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి దేవస్థానంలో నేడు సోమవారం సోమావతి అమావాస్య సందర్భంగా విశేష పూజలు ఉంటాయని ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ తెలిపారు. ఈ సందర్భంగా సాయి శివ మాట్లాడుతూ ఆవు పాలతో శివుడికి చంద్రహెూరలో పూజ చేసుకోవడం ద్వారా మనశ్శాంతి కలుగుతుందని, క్షీరన్నం, పెరుగన్నం నల్ల కుక్కకి పెట్టినచో శత్రుజయం కలుగుతుంది. ప్రదోషకాలంలో చండీ ప్రదక్షిణ విశేష ఫలితాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## బాలనగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దొంతిరి సోమిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్లో గల బాలనగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మదర్ డైరీ మాజీ డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతిరి సోమిరెడ్డినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆదివారం దొంతిరి సోమిరెడ్డిని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాలనగర్ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు,సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి 11వ బూత్ కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా

# గణపురం శ్రీనివాస్ ఎన్నిక

### నాపై నమ్మకంతో ఈ అవకాశాన్ని ఇచ్చిన బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 తెలుగు వెలుగు:**





నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టి గిద్ద గ్రామానికి చెందిన గణపురం శ్రీనివాసులు మండల జిల్లా నాయకుల ఆధ్వర్యంలో 11వ బూత్ అధ్యక్షునిగా ఎన్నిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. గణపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంతటి అవకాశాన్ని బిజెపి పార్టీ నన్ను గుర్తించి ఇచ్చినందుకు పార్టీకి ఎల్లవేళలా కష్టపడి పని చేస్తానని బూత్ స్థాయిలో ప్రతి గడపగడప తిరిగి బిజెపి అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల్లోకి అవగాహన కార్యక్రమాన్ని తీసుకెళ్లడానికి తన వంతు కృషి ఉంటుందని అన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి సంవత్సర కాలం దాటిన ప్రజలకు ఎలాంటి పథకాలు అందక అయోమయ స్థితిలో తెలంగాణ రాష్ట్రం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు స్మశాన వాటికలు క్రీడా ప్రాంగణాలు మరుగుదొడ్ల నిర్మాణాలకు కేంద్ర బడ్జెట్ తోని అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా గత బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు తోడుదొంగాలని విమర్శించారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు ప్రతి గ్రామంలో బీజేపీకి మంచి బలం ఏర్పడిందని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బి ఆర్ ఎస్ ను కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో బూత్ స్థాయి కమిటీ అధ్యక్షులుగా బిజెపి అధ్యక్షులను ఎన్నుకోవడంలో ముందు ఉందని పేర్కొన్నారు నాతోపాటు 12వ బూత్ అధ్యక్షుడిగా అరుణ్ కుమార్ ను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కార్యదర్శి సార జగన్, జిల్లా నాయకులు శ్రీధర్ రావు, వికారాబాద్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు పోతురాజు సుధీర్, నవాబు పేట్ మండల ఇంచార్జ్ సోమనుల్ల రామకృష్ణారెడ్డి, నవాబుపేట్ మండల దళిత మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, మండల నాయకులు పద్మారావు, రామ్ రెడ్డి, శ్రీనివాస్, ఎం వెంకటయ్య, రాజు, వెంకటేశం, రాజు, రవి, వడ్ల వెంకటయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

## భరత్ నగర్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ ఆదివారం భరత్ నగర్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంతాప సభలో కూకట్ పల్లి నియోజకవర్గము భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం మరియు గుడ్ మార్నింగ్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్క్రమంలో స్థానిక నాయకులు పి. నాగిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో స్థానిక నాయకులు సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి వసతి గృహం ఒక విశ్వ విద్యాలయం

### మరిన సురులకన్న కరుణాత్ముడు మందిరం ఎరుగని దేవుడు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 29 తెలుగు వెలుగు న్యూస్**

రాజబహుదూర్ వెంకట్ రామిరెడ్డి హాస్టల్ పూర్వ విద్యార్థులు సమ్మేళం హైదరాబాద్ రెడ్డి హాస్టల్ (అబిడ్స్)నందు జరిగింది. ఇట్టి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి ముందు చూపుతో ఆనాడే మహిళా విద్యార్థుల కోసం వసతి గృహం(ఉమెన్స్ హాస్టల్) ఏర్పాటు చేసి అన్ని రంగాలలో మహిళలు రాణించాలని వారి అభివృద్ధి కోసం కృషి చేశారని,106 సంవత్సరాల క్రితం ఈ దేశాభివృద్ధినీ కొత్తపుంతలు తొక్కించాలని ముందు చూపుతో ఆలోచన చేసి మెరికల లాంటి విద్యార్థులను తయారు చేసి దేశానికి అందించిన చరిత్ర రెడ్డి హాస్టల్ కు వుందని దానికి ఆద్యుడు వెంకట్ రామిరెడ్డి అని కొనియాడారు.నేడు వస్తున్న నూతన సాంకేతిక సంస్థలతో పోటీపడి ఆధునిక పరి జ్ఞానంతో వ్యవసాయ విధానాన్ని అందించి రాబోవు తరాల కోసం ఈ సంస్థ తోడ్పడాలని కాంక్షించారు.రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి ఒక సామాజిక వర్గాన్ని ప్రోత్సించకుండా ప్రతిభ ఉన్న ఇతర సాజిక విద్యార్థులను ప్రోత్సహించి వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు.






## ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ను కలిసిన

### కరీంనగర్ జిల్లా కమిటీ ప్రముఖులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 29**

జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో కరీంనగర్ పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, కు ఎదురేగి స్వాగతించిన కరీంనగర్ జిల్లా కమిటీ ప్రముఖులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పృధ్విరాజ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, సోషల్ మీడియా స్టేట్ కో- కన్వీనర్ కోడిపాక రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రాజశేఖర్, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు ద్యాగతి హరీష్ తదితరులు రాష్ట్ర అధ్యక్షులతో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు తీసుకొచ్చిన అంశాలపై తాను ప్రత్యేకంగా దృష్టి పెట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.



## జనవరి మూడో తేదీన జరిగే ఇందిరా పార్క్ సభ ను విజయవంతం చెయ్యాలి..

### ఎమ్మెల్సీ కవిత

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 29**

ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి, లు కలిసినారు...ఆదివారం నిజామాబాద్ పర్యటన విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను వారి నివాసంలో కలిశారు..ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఈనెల మూడవ తారీకు నాడు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బిసి కులాలలో బిసి కుల సంఘాల నాయకులతో సభ ను ఎర్పాటు చేయనున్నారని ఆ సభ ను బిసిలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంత చెయ్యాలని కవిత పిలుపునిచ్చారు..



# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలి: తోట రామాంజనేయులు

### కార్మికులకు కనీస వేతనాన్ని అందజేయాలి: నిమ్మటూరి రామకృష్ణ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూసుమంచి: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, కనీస వేతనాలను వెంటనే అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులు వేలాది రూపాయలు కిరాణా దుకాణాల వద్ద కూరగాయలు, కోడిగుడ్ల, అప్పులు తీసుకువచ్చి పిల్లలకు వండి వడ్డించడం జరుగుతాఉన్నదని, ఈ విద్యా సంవత్సరం మొదలైన నాటి నుంచి ఇప్పటివరకు సక్రమంగా బిల్లులు చెల్లించలేదని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే వారికిచ్చే అరకొర వేతనాలను కూడా గత ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉన్నాయని, వీటిని కూడా జనవరి 5వ తారీఖు లోపు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేశం, కార్మికులు కృష్ణకుమారి, నందిని, నాగమణి, శాంతమ్మ, నెల్లూరు కోటమ్మ, నరేష్, లక్ష్మీబాయమ్మ, షేకు కాసింబి, సుగుణ, వీరమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.




# పీజేఆర్ నగర్లో నెలకొని ఉన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి.. కార్పొరేటర్ దొడ్ల

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లోని పీజేఆర్ నగర్లో డ్రైనేజీ వాటర్ మరియు మంజీర వాటర్ పొంగి రోడ్ల మీదకు వచ్చి సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు. ఇండ్లలోని మంజీరా వాటర్ పైప్ లైన్లకు ఆన్ ఆఫ్ లివర్ అమర్చి త్రాగునీరు వృధాగా పోకుండా చూడాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భాస్కర్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, రవీందర్, ప్రభాకర్, అజామ్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ కుటుంబానికి రూ.18వేల ఆర్థిక సహాయం

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 29**

మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన జంగిలి సుదర్శన్(40) ప్రైవేట్ పాఠశాల వాహనం నడిపి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కాగా ఈ నెల 3న మల్లాపూర్ మండలం రేగుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యులు పరీక్షలు నిర్వహించి తుంటి ఎముక వద్ద బాల్ దెబ్బతినడంతో శస్త్ర చికిత్స చేశారు.ఆరు నెలలు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. డ్రైవర్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలుసుకున్న పట్టణంలోని ప్రగతి హై స్కూల్ లో 2002-2003 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న మిత్రబృందం, ఐ కేర్ ఫౌండేషన్ (ఎన్జీవో) సభ్యులు ఆదివారం సుదర్శన్ కు రూ.18 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ...మానవ సేవే...మాధవ సేవ అని మనసున్న మారాజులు.. స్పందించే దాతలు నేరుగా డ్రైవర్ సుదర్శన్ 9573967770 ను సంప్రదించి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.



# వెయ్యి గొంతులు లక్ష డప్పులు' కార్యక్రమము

### ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

### అంబేద్కర్ దృక్పథం సామాజిక న్యాయం - డప్పోల్ల రమేష్,

### ప్రముఖ కవి,రచయిత

### రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 29**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోనీ తడ్కల్ క్లస్టర్ కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోరుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పిబ్రవరి 3న హైదరాబాదులో జరుపతలపెట్టిన 'వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని' ఏర్పాటు చేసిన కార్యక్రమానికి 'వెయ్యి గొంతులు -లక్ష డప్పులు' కార్యక్రమ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి డప్పోల్ల రమేష్ మాదిగ,ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వివిధ గ్రామాల డప్పు కళాకారులు డప్పు సప్పులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డప్పోల్ల రమేష్ మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణే దళితుల ఐక్యతకు మార్గం వేస్తుందన్నారు వర్గీకరణ లేని ఐక్యత అసాధ్యం అని అన్నారు.గత ముప్పై సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ ఉద్యమం ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయాన్ని సాధించిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు.వెయ్యి మంది కళాకారులు లక్ష మంది డప్పు కళాకారులు ఫిబ్రవరి 3న హైదరాబాద్ నడిఒడ్డులో మహాకళా ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు.ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి డప్పు భుజాన వేసుకొని వచ్చి మహా ప్రదర్శన



విజయవంతం చేయాలని కోరారు. ప్రముఖ కవి అమృత్ బండారి,నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్ మాదిగ,జర్నలిస్టు ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ, సంగారెడ్డి జిల్లా కళానాయకుడు సంఘాల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ,గౌడ్ గామా మాణిక్ మాదిగ, తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి యాదయ్య, సహాయ కార్యదర్శి చిలుకా గంగారాం,ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల సాయిలు,యం.శ్రీను, ఉపాధ్యక్షులు,ఎర్రోళ్ల రాజు,యం. అనూక్,వివిధ గ్రామాల డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేశారు.

# జన ఆవాసాల నడుమ ఉన్న గ్యాస్ ఏజెన్సీ లను తరలించాలి

### జమిలి ఎన్నికలు ప్రమాదకరం

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జనావాసాలకు దూరంగా ఉండవలసిన వివిధ కంపెనీల గ్యాస్ ఏజెన్సీ గోదాములు జనావాసలా మధ్యనే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్న అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. ఆదివారంనాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఖమ్మం నగర కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య వత్తగా పాల్గొని ప్రసంగిస్తూ అనేక గ్యాస్ కంపెనీలు జనావాసాల మధ్యనే ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్నారని గ్యాస్ సిలిండర్ల వ్యాపారం కొనసాగిస్తున్న,సివిల్ సప్లై అధికారులు స్పందించడం లేదని ఆయన అన్నారు. ప్రారంభంలో ఊరికి దూరంగా ఏర్పాటుచేసిన ఈ కంపెనీలు నగరం విస్తీర్ణంతో జర జనవాసాల మధ్యకు వచ్చాయని అయినా నిబంధనల ప్రకారం జనావాసాల నుండి దూరంగా గ్యాస్ ఏజెన్సీలు తరలించాలని ఉన్నా కూడా అధికారులు గాలికి వదిలేసారని ఆయన అన్నారు సరైన నిర్వహణ లేకపోతే అనుకోని ప్రమాదం జరిగితే వందలాది ప్రాణాలు గాల్లో కలిసిపోతే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఖమ్మం నగరంలో ఉన్న




అన్ని గ్యాస్ ఏజెన్సీ గోదాములను ఊరు వెలుపలకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్లకు అదనంగా వసూలు చేయటం ప్రభుత్వ కేటాయించిన దానికంటే వెయిట్ తక్కువగా ఉంటున్న గ్యాస్ బండలు అనేకం ప్రజలకు సరఫరా అవుతున్నాయని ఆయన అన్నారు.గ్యాస్ ఏజెన్సీల అక్రమాలపై సివిల్ సప్లై అధికారులు స్పందించాలని ఆయన కోరారు.తక్షణమే గ్యాస్ గోడౌను నగర వెలుపలకు తరలించాలని కోరారు. ఫెడరల్ వ్యవస్థకు ఖూనీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలుచేస్తూ కేంద్రీకృత పాలనకు ఉపయోగించుకోవటం కోసమే జమిలి ఎన్నికలు తీసుకొస్తున్నారని ప్రాంతీయ పార్టీల మదుగుల స్థానిక ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా జమిలి ఎన్నికలు తీసుకొస్తుందని .ఈ విధానంపై పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు ఉద్యమించాలని ఆయన కోరారు. రాష్ట్రాల హక్కుల పై కేంద్ర పెత్తనంచేయాలని చూస్తుందన్నారు.పాసిస్ట్ ప్రమాదం దేశానికి పొంచి ఉన్న నేపథ్యంలో దానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కేంద్రం చేసే కుట్రలను అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సందర్భంగా డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులుకే. శ్రీనివాస్ ఇమ్మడివెంకటేశ్వర్లు జిక్కుల భరత్ ర్ సత్తార్ మియా వి వెంకటేష్ కొమరయ్యచిలకల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఉద్యమాభినందనలతో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం నగర కమిటీ.

# యూనిసెం అగ్రిటెక్ వారి అద్భుత సృష్టి శ్రీవల్లి మిరప రకం

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామంలో భూక్య సారయ్య పొలంలో వేసిన యూనిసెన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి అద్భుత సృష్టి ఎర్ర బంగారం శ్రీవల్లి అనే మిరపరకం అద్భుతంగా కంపెనీ ప్రతినిధి అనిల్ ఈ నూతన అద్భుత వంగడాన్ని రైతులందరికీ ప్రదక్షణ క్షేత్రం ఏర్పాటు చేసి రైతులందరికీ చూపించాలని రైతు సారయ్యను కోరడంతో రైతు ఒప్పుకోవడం రైతు ప్రదక్షణ క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగింది ,ఈ రైతు ప్రదక్షణ క్షేత్రానికి సుమారుగా 25 గ్రామాల నుండి 400 మంది రైతులకు పైగా మిరప ప్రదక్షణ క్షేత్రానికి వచ్చి రావడంతో పాటు ఒకే మాట శ్రీవల్లి అద్భుతం ఎకరానికి ఇప్పుడున్న క్రాప్ ప్రకారం 35 కింటన్న నుండి 40 కింటాలు దాటేలా ఉందని రైతులందరూ అనడం జరిగింది, ఇలాంటి మిరప వంగడాన్ని అందించిన యూనిసెం అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన సబ్ డీలర్ బిక్షపతి ,తో పాటు వరంగల్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ కార్తికేయ సీడ్స్ యజమాని కొట్టం కుమార్ రెడ్డి, అనుముల హరికృష్ణ రెడ్డి, ఆధ్వర్యంలో మిరప తోట ప్రదక్షణ క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అనిల్, రవి, వివేక్, కమలాకర్ ,తదితరులు పాల్గొన్నారు,






# సాఫ్ట్ బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

హనుమకొండ జిల్లా సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు కాశ్మీర్ లో ఇటీవల సబ్ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో ఆరేపల్లె గ్రామానికి చెందిన ఎస్.కే గుల్షన్, బి.లక్ష్మి ప్రసన్న గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ మెడలో వేసి అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం ఎమ్మెల్యే గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు ఏం అవసరం ఉన్న నా వంతు సహాయ సహకారాలు అందిస్తమన్నరు అనంతరం పలుగురు పలు సమస్యల మీద ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ సమావేశం గౌరవాధ్యక్షులు సివి రావు అధ్యక్షతన అమీర్పేట్ లోని సమాఖ్య కార్యాలయం లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘంపై కొంతమంది వారి స్వార్థపూరిత ఆలోచన తో వేసిన రిట్ పిటిషన్ గౌరవ హైకోర్టు వారు కొట్టివేసిన సందర్భంగా రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షులు మరియు అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శిలను అభినందించి శాలువాలతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా మెంబర్షిప్ రివ్యూ కమిటీ ఒకదానిని ఐదుగురితో ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో పొట్లూరి పాండురంగారావు, డాక్టర్ పునుకొల్లు నాగభూషణం, చాపరాల శ్రీనివాస దాసు ,తాళ్లూరి జీవన్ కుమార్, పల్లెంపాటి శివన్నారాయణలతో కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 53 కమ్మ సంఘాల వారితో మాట్లాడి బైలా ప్రకారం ప్రతి సంఘం కూడా ఉన్నది లేనిది పరిశీలించి తగు సూచనలు చేసి భవిష్యత్తులో రాష్ట్ర సంఘం పూర్తిస్థాయిలో బైల ప్రకారం పని చేయాలని ఆ రకంగా ఈ కమిటీ పని చేసి మార్చి 31 తారీకు లోపల పూర్తిస్థాయి నివేదికను రాష్ట్ర కమిటీకి అందజేయాలని తీర్మానించినది. అదేవిధంగా త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రభుత్వం రాష్ట్ర కమిటీకి కేటాయించిన స్థలానికి సంబంధించి రేటును ఫైనల్ చేయాలని, చేసిన వెంటనే దాని అమౌంట్ పే చేసి భూమిని హ్యాండ్ వర్ చేసుకోవాలని తీర్మానించినది. అదేవిధంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ప్రింట్ చేయించాలని తీర్మానించినది. అదేవిధంగా రాష్ట్ర కమ్మ సంఘం కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించినది. ఈ సమావేశంలో కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య , తెలంగాణ అధ్యక్షులు సివి రావు, అధ్యక్షులు



ఆరెకపూడి గాంధీ, ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, పునుకొల్లు నాగభూషణం, తాళ్లూరు చంద్రమౌళి, పోలవరపు శ్రీనివాస ప్రసాద్, పాతూరు వెంకట్రావు, పొట్లూరు పాండురంగారావు, తాళ్లూరి జీవన్ కుమార్,చాపరాల శ్రీనివాస దాసు, పల్లెంపాటి శివన్నారాయణ, ముప్పనేని అప్పారావు, కానూరి ఆంజనేయవర ప్రసాద్, కొల్లి నాగేంద్ర రావు, కాజా కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. చివరగా పాండురంగారావు వందన సమర్పణ చేశారు.

## గిరిజన హక్కుల సాధనకై గిరిజన లందరూ ఐక్యంగా ఉద్యమించాలి

**భారతీయ గోర్ బంజారా పోరాట సమితి మండల నూతన అధ్యక్షులు బాదావత్ రాందాస్ నాయక్**

**తిరుమలాయపాలెం డిసెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి**



గిరిజన హక్కుల సాధన కై గిరిజనల్ అందరూ ఐక్యంగా ఉద్యమించాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి నూతన అధ్యక్షులు బాదావత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ భారతీయ గోర్ బంజారా పోరాట సమితి రాష్ట్ర నాయకులు రవిచంద్ర చౌహన్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గ ప్రసాద్ నాయక్ భారతీయ గోర్ బంజారా పోరాట సమితి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ సీతారాం నాయక్ మండలంలో మారుమూల ప్రాంతమైన పడమటి తండా నుండి నన్ను గుర్తించి భారతీయ గోర్ పోరాట సమితి నూతన మండల కమిటీ అధ్యక్షులుగా నియమించారని వారి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని మండలంలో గిరిజనులందరకు మౌలిక సదుపాయాల కోసం వారి సమస్యలను గుర్తించి ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరిస్తానని మండలంలో గోర్ కమ్యూనిటీకి కావలసినటువంటి మౌలిక సదుపాయాలు పోడుభూమి సమస్యలను సాగు త్రాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ సీతారాం నాయక్ రాంబాబు నాయక్ అన్వేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట రోడ్డు కనకదుర్గ దేవాలయంలో వైభవంగా లక్ష కుంకుమార్చన కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హైదర్నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని కనకదుర్గ దేవాలయంలో ఆలయ కమిటీ,కామాక్షి బ్రాహ్మణ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మార్గశిర బళ చతుర్దశి తిథిని పురస్కరించుకుని లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. నిజాంపేట, సమతానగర్ , శ్రీనివాస్నగర్ సహా పలు ప్రాంతాలకు చెందిన సుమారు 500 మంది సువాసినిలు ఈ కుంకుమార్చనలో పాల్గొన్నారు. దుర్గామాత అష్టోత్తర, సహస్రనామావళి నడుమ భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి మారేపల్లి, కల్యాణి, వెంకటరమణి, బాలపరమేశ్వరి, అచ్యుతకుమారి, జయశ్రీ, ఛాయాదేవి, దుర్గాభవాని, పార్వతి, అనిత, గౌరి, మణి , కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కూకట్పల్లి సర్కిల్ వివేకానంద నగర్ లో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి 33వ వార్షికోత్సవ వేడుకలు...

**ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్ పల్లీ సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం యొక్క 33వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఘనంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. ప్రతిరోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్న సమారాధన కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. అలాగే డిసెంబర్ 30'వ తేదీన శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం మరియు సాయంత్రం 6.00 గ.లకు కూకట్ పల్లీ పుర వీధుల్లో అయ్యప్ప స్వామి మహా ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు.అలాగే డిసెంబర్ 31'వ తేదీన ఉదయం 6.00గ.లకు లక్ష్మీ గణపతి హోమం, ఆరాట్ ఉత్సవం, 18 కలశములతో మహా పడిపూజ పడిపూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమము తదితర కార్యక్రమంలో పాటు సాయంత్రం అంబారిపై స్వామివారి మహా ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు.కావున తామెల్లరు కుటుంబ సభ్యులతో కలిసి ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొని, శ్రీ అయ్యప్ప స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలర నీ వడ్డేపల్లి రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## జనవరి 1 బుధవారం బచ్చోడు సంత ప్రారంభం

**2025 జనవరి 1న బుధవారం బచ్చోడు గ్రామంలో సంత (అంగడి)**

**నూతన సంవత్సరం సందర్భంగా ప్రారంభించాలని కోరుతూ.**

**అఖిలపక్ష నాయకులు వినతి**

**కూసుమంచి తెలుగు వెలుగు డిసెంబర్ 29**

బచ్చోడు గ్రామం అభివృద్ధిని కోరుతూ చుట్టుప్రక్కల అనేక గ్రామాలకు కూడలి (సెంటర్) గా ఉన్నందున ప్రజల సౌకర్యార్థం, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, బట్టలు, కోళ్లు, మేకలు, గొర్రెలు, పశువులు, చేపలు అనేక రకాల అమ్మకాలు మరి కొనుగోలు చేయుటకు, అందరికీ సౌకర్యంగా ఉండే విధంగా ప్రతి బుధవారం బచ్చోడు గ్రామంలో అంగడి నిర్వహించాలని అనుమతి కోరుతూ బచ్చోడు గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. డిసెంబర్ 23వ తారీఖున తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తాసిల్దార్ పీ.వీ రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్ కు బచ్చోడు గ్రామంలో జనవరి 1బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా సంత నిర్వహించాలని వినతిపత్రం ఇవ్వటం జరిగింది. 2025 జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం బచ్చోడు లో జరిగే సంత ప్రారంభానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని అఖిలపక్ష నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పల్లె మల్లయ్య, అంగిరేకుల నరసయ్య, తిమ్మిడి హనుమంతరావు, జక్కుల యాదగిరి, గొర్రెపాటి రమేష్, గొర్రెపాటి దర్గయ్య, ఎన్నబోయిన రమేష్, గొర్రెపాటి వీరస్వామి,గుజ్జ రామకృష్ణ, బింగి రమేష్, వేములపల్లి మల్లికార్జున్, ఎన్నబోయిన వెంకటరమణ, ఆమంచి దయాకర్, వేములపల్లి రామయ్య,అంగిరేకుల రమణ, దారమల ఉపేందర్, అంగిరేకుల గటక మల్లయ్య, కడారు సుబ్బయ్య, గొర్రెపాటి సైదులు, పిల్లలమర్రి సైదులు, అంగిరేకుల వెంకన్న, గుజ్జ బిక్షం, వల్లపు లింగయ్య తదితరులు.



## శ్రీ జైరాం పండా మహారాజ్ ను ఘనంగా సన్మానించిన

**తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్శురామ్ రాథోడ్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 29**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తాండలో ఆదివారం రోజున జగన్నాథ్ పూరీ ఒడిశా నుండి వచ్చిన జైరాం పండా మహారాజ్ ను మాజీ సర్పంచ్ రాథోడ్ పల్లవి పర్శురామ్ దంపతులు దర్శించుకొని జై రామ్ మహారాజ్ గారిని పూలమాల వేసి శాలువాతో సన్మానం చేసి దర్శనంచేసుకోవడం జరిగింది. తదనంతరం తాజా మాజీ సర్పంచ్ రాథోడ్ పల్లవి పర్శురామ్ మాట్లాడుతూ ప్రతి యేటా మాతురా సమాజ్ మరియు గిరిజన సమాజ్ భక్తులు జగన్నాథ్ పూరి యాత్ర కు వెళ్లి దర్శనం చేసుకోవడం జరుగుతుంది కానీ ఈ సంవత్సరం ఒడిశా రాష్ట్రము నుండి శ్రీ జైరాం మహారాజ్ గారు మా రాజారాం తాండకు రావడం మాకు దర్శన భాగ్యం కలిగించడం ఎంతో ఆనందంగా ఉందని రాజారాం తాండ తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్శురామ్ రాథోడ్ అన్నారు.



## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామములో జిల్లా పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు పశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగినది. దమ్మన్నపేట పశువైద్య అధికారి డా.మలోత్ రాజేందర్ నాయక్ హాజరై ఈ శిబిరం నకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 56 పశువులు రాగా 18 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు.ఈ కార్యక్రమంలో నరుకుడు వెంకటయ్య , ఏ ఎం సి . చైర్మన్ వర్ధన్నపేట గోపాలమిత్ర సూపర్వైజర్ ఏంపటి రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు,మల్లెపాక సంపత్,సుదగోని గోపాల్,గుజ్జరి రాజు,మైదం రజిత,పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## ఖమ్మం జిల్లా యాదవులకు రాష్ట్ర, జిల్లా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**అఖిల భారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువక్తల డిమాండ్.**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం జిల్లా యాదవులకు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించాలని, గొర్రెల పెంపకం దారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని,ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోదిగ వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఈరోజు రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో అఖిలభారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వక్తలు ప్రసంగిస్తూ బీసీలలో అధిక జనాభా కలిగి, రాజకీయ చైతన్యం కలిగి ఉన్న యాదవులకు రాష్ట్రస్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రచారాలకు ఉపయోగించుకొని, యాదవులకు ఎన్నో వాగ్దానాలు చేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటు ఒక ఏడాది అయినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మాట తప్పి, అవసరం తీరాక తెప్ప తగలేసినట్లుగా చేస్తే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని, హెచ్చరించారు. రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, జిల్లాలో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొర్రెల సంఘాలకు జారీ%ఎ% చేసిన జీవోలను అమలు చేయాలని, జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, గూదే భద్రయ్య, చేతుల నాగేశ్వరరావు బొల్లి కొమరయ్య మొరిమేకల కోటయ్య, బండారి ప్రభాకర్,పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, లింగరాజు, భారీ విజయ్, బమ్మిడి శ్రీనివాస్, సోమన బోయిన లింగయ్య రాగం మల్లేష్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు



## కార్యకర్త కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 29**

నారాయణఖేడ్ మండలం జుక్కల్ గ్రామానికి చెందిన మూడ ప్రభాకర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, సీనియర్ నాయకులు కిష్టయ్య మాస్టర్, మాజీ సర్పంచ్ వెంకటేశం, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, గ్రామ పార్టీ అధ్యక్షులు సాయిలు, నాయకులు జగదీశ్వర్, నవీన్ కుమార్, సురేష్, సంగమేశ్వర స్వామి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## బాలనగర్లో ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న సంస్కరణ కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న సంస్కరణ కార్యక్రమం ఆదివారం ఫతేనగర్ లో వడ్డెర సంఘం, మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు. సంఘం సభ్యులను రమేష్ అభినందించారు. ఓబన్న జయంతి వేడుకలను జనవరిలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. అధ్యక్షులు సాగర్ కృష్ణ,జనరల్ సెక్రటరీ దశరథ, బత్తుల లచ్చన్న, లక్ష్మయ్య, కుక్కల రమేష్, అయ్యాజ్, క్యాషియర్ రాజు ,శ్రీనివాస్ రాజు గిరి, మద్దూరి రాము తదితరులు పాల్గొన్నారు.



## న్యూ ఇయర్ వేడుకల పేరిట నియమాలు అతిక్రమిస్తే కటకటలు తప్పవు:

**ఇల్లందు ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ**

**31న నైట్ వేడుకల నడుమ భారీ భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**వేడుకల పేరిట రాద్ధాంతం చేస్తే కఠిన చర్యలు**

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు తెలుగు వెలుగు**



ఇల్లందు పట్టణంలో న్యూ ఇయర్ వేడుకలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఎస్‌హెచ్ఓ బత్తుల సత్యనారాయణ నేతృత్వంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

**ప్రజలకు సూచనలు**

ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలకు ముందస్తు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన సంవత్సర వేడుకలను ఇంట్లో కుటుంబంతో సంతోషంగా గడపాలని సూచించారు. యువతకు ప్రత్యేకంగా హెచ్చరికలు చేస్తూ, వేడుకల పేరుతో హద్దులు మీరి తాగుడు, రోడ్లపై గంతులు, నృత్యాలు, బహిరంగ ప్రదేశాల్లో మందు పార్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**బందోబస్తు ఏర్పాట్లు**

పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బార్‌లు, రెస్టారెంట్లు, హైవేలపై ప్రత్యేక పహారా ఏర్పాటు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఆడపిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు**

ఆడపిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు క్విక్ రియాక్షన్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ తెలిపారు. రాత్రి వేళల్లో రహదారులపై అధిక పోలీసు సిబ్బందిని మోహరిస్తామన్నారు.

**చట్టాలను పాటించి సహకరించండి**

"ప్రజలందరూ చట్టాలను గౌరవిస్తూ, బాధ్యతాయుతంగా నడుచుకోవాలి. నూతన సంవత్సర వేడుకలను ఇంట్లో కుటుంబంతో ఆనందంగా గడపాలని విజ్ఞప్తి చేస్తున్నాం," అని ఎస్‌హెచ్ఓ పేర్కొన్నారు.

**ప్రజల స్పందన**

పోలీసుల కట్టుదిట్టమైన చర్యలను ప్రజలు స్వాగతిస్తున్నారు. ఈ చర్యల వల్ల న్యూ ఇయర్ వేడుకలను సురక్షితంగా జరుపుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యువత పని చేయాలి.....

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలనుసారం యువత ముందుండాలి....**

**పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్...**

**పాత కమిటీలను తొలగించారు....**

**నూతనంగా ఎన్నికైన యువత నూతన ఉత్సవంతో పని చేయాలి..**

**వరంగల్ జిల్లా ప్రతినిది తెలుగు వెలుగు**

పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన యువత నూతన ఉత్సవముతో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు.ఆదివారం సంగెం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన నూతనంగా పరిచయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ హాజరై ఎన్నికైన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ యువత, అన్ని గ్రామాల యూత్ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిని మండల అధ్యక్షుడిని కమిటీ సభ్యులను యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.పరకాల నియోజకవర్గంలో అన్ని పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నిక చేసిందన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో



పందికొక్కుల్లా తిని, రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు కాంగ్రెస్ని విమర్శిస్తే గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను, ప్రజలపై జరిగిన దౌర్జన్యాలను యువత ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారు. పది సంవత్సరాలు భూ కబ్జాలను, వనరులను దోచుకున్న దొంగల గుట్టు రట్టు చేసి అవినీతి బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని గడపగడపకు తీసుకుపోయే బాధ్యత యువతపై ఉందన్నారు.అనంతరం మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇక నుండి గ్రామాల్లో యువతను బలపేతం చేస్తానని అన్నారు. యువత ప్రతి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష, మండల ఉపాధ్యక్షులు మందాటి అనిల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి భరత్, కార్యదర్శి సన్నీ శ్రీకరుడు, సీనియర్ నాయకులు శ్రీకర్, ఆగపాటి రామకృష్ణ,దామరప్పుల వీరేష్, జిల్లా నాయకులు మర్రి క్రాంతి, గీసుకొండ వైస్ ప్రెసిడెంట్ మండల నరేష్, రాజు,రఘు,కార్తీక్, కత్తి నరేష్, వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యాకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 29**

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం శెల్గిర గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ రాజేష్ గారి తండ్రి సామెల్ మరియు తల్లి లక్ష్మి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు ఖేడ్ తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, సీనియర్ నాయకులు కిష్టయ్య మాస్టర్, మాజీ సర్పంచ్ పెంటన్న, నాయకులు రాజు ముదిరాజ్ సంజీవులు, సురేష్, దినకర్, ప్రసాద్, సామెల్ తదితరులు ఉన్నారు.



## కొమ్ము బిక్షం ఆశయాలను కొనసాగిద్దాం

**కొమ్ము బిక్షం ఆశయాలను కొనసాగిద్దాం న్యూడెమోక్రసీ**

**కొమ్ము బిక్షం సంతాప సభలో మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం రూరల్ మండలం కాసిరాజుగూడెం లో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు కొమ్ము బిక్షం మరణించారు ఈరోజు వారు సంతాప కార్యక్రమం కాసిరాజు గూడెంలో న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉంచారు ఈ సంతాప కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ ఖమ్మం రూరల్ మండలం మహంకాళి ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేందర్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ బిక్షం తను నమ్మిన రాజకీయాల వైపు చిన్నతనం నుండే విప్లవోద్యమాల వైపు ఆకర్షితుడై నేటి వరకు కొనసాగాడని ఆయన మరణం సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీకి ఈ ప్రాంత ప్రజానీకానికి మరీ ముఖ్యంగా పీడిత తాడిత దళిత వర్గానికి తీరని లోటు అని వారు అన్నారు కామ్రేడ్ బిక్షం తను నమ్మిన సిద్ధాంత రాజకీయాల వైపు ప్రజాయుద్ధపంద మార్గంలో ప్రయాణం చేస్తూ చివరి వరకు కొనసాగాడని ఈ ప్రాంతంలో దోపిడీ పీడన అణిచివేత లేని సమాజం కోసం కృషి చేశాడని ఎంతో మంది అమరవీరులు అందించిన ఎర్రజెండా నీడలోని ప్రయాణిస్తూ నేటి వరకు కొనసాగటం అందరికీ సాధ్యం కాదు అని రంగురంగుల ప్రపంచంలో అనేక పార్టీలు ప్రజలు మారుతున్నప్పటికీ తను మాత్రం ఎర్రజెండాలోని చివరి వరకు ఉంటానని ఘాడంగా నమ్మి ప్రయాణించాడని వారికి సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా పక్షాన విప్లవ జోహార్లు అర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప




సానుభూతిని తెలియజేశారు.పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ బిక్షం అరుణోదయ సాంస్కృతిక సమైక్యలో క్రియాశీలకంగా పని చేశారని కళా రంగానికి తీరని లోటు అని పీడిత తాడిత ప్రజలకు దేవుడి నష్టమని తను ఏ రాజకీయాల్లో అయితే నమ్ముకున్నాడు ఆ రాజకీయ వెలుగులోనే విప్లవ బంధాన్ని కొనసాగిస్తామని నేడు రెండు న్యూడెమోక్రసీ పార్టీల కలయిక భారతదేశానికే ఒక దిక్సూచిగా నిలుస్తుందని వారు నమ్మిన ఆశయాలను ముందుకు తీసుకుపోటములో అందరూ కృషి చేసి ప్రేమించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం రూరల్ కార్యదర్శి సుదర్శన్ జిల్లా నాయకులు ఐ వెంకన్న ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్, పాముల మోహన్రావు %అట్‌బ% జిల్లా అధ్యక్షులు ఎస్కే సుబహాన్ గొర్రెపాటి వీరస్వామి నాగయ్య ఫేరం వెంకటేశ్వర్లు అరుణోదయ జిల్లా కార్యదర్శి పేరాల శ్రీకాంత్ పార్టీ నాయకులు మహంకాళి ఉప్పలయ్య తోట చిన్న అప్పారావు వీర్ల లింగయ్య రవి మధు జానకి రామయ్య భాస్కర్ నాగన్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ఇట్లు శీలం సుదర్శన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి %ఝశ్రీశ్రీ: 9848672408

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలుగు-వెలుగు పెబ్బేర్**

ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 40ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84వరకు చదివిన60 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో సహారా ఫంక్షనాల్లో కలుసుకున్నారు.ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తించేసుకుంటూ ఆనందంగా గడిపారు. అప్పటి గురువులు రాఘవాచారి, సూర్యనారాయణ, సుగుణ బ్రహ్మం,వరదరాజులు ఆహ్వానించారున్యాయవాది, కాంగ్రెస్ నాయకుడు,కావలి గోవింద్,అనిత ఉపాధ్యాయురాలు, కురుమూర్తి ఉపాధ్యాయుడు, రఘునాథరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,డాకేష్ గౌడ్,రంగస్వామి, స్వాతి ఫోటో స్టూడియో మేనేజర్,గురువులను శాలువతో సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నరు.





## భూమ్మొండేశ్వర ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న

**డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 29**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భూమ్మొండేశ్వర ద్వితీయ వార్షిక మహోత్సవ కార్యక్రమానికి హాజరై భూమ్మొండేశ్వర విగ్రహానికి పూలమాలవేసి కురుమ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ.బాపు మల్ శెట్టి యాదవ్ గొర్రె పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు. డోవూర్ సంగన్న న్యాయవాది. సంజు పటేల్ మాజీ సర్పంచ్. లక్ష్మి పైడిపల్లి మాజీ సర్పంచ్.నరేష్ యాదవ్. నగేష్ యాదవ్. నర్సిములు . గోపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .



## చేనేత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి..

**చేనేత ఐక్యవేదిక మెదక్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి కృష్ణమూర్తి..**

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాష్ట్ర నూతన కమిటీ ప్రమాణస్వీకారం హైదరాబాద్ లో జరిగింది.. మెదక్ జిల్లా చేనేత ఐక్యవేదిక అధ్యక్షులుగా పెద్ద శంకరంపేట గ్రామానికి చెందిన మహంకాళి కృష్ణమూర్తి మెదక్ జిల్లా చేనేత ఐక్యవేదిక అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారు.. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రమకు తగ్గ వేతనం దొరకక ప్రభుత్వ సహకారాలు అందక కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు.. చేనేత కార్మికుల హక్కుల పోరాటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందు రాష్ట్ర అధ్యక్షుడు సూచనల మేరకు మెదక్ జిల్లా చేనేత ఐక్యవేదిక తరపున తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు.. మెదక్ జిల్లా చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ గుజ్జరి కనక రాజులకు కృతజ్ఞతలు తెలిపారు






# రజకులకు పెద్ద పీటా వెయ్యాలి

## ప్రొఫెసర్ కంచె ఐలయ్య

### తెలంగాణ రజక రిజర్వేషన్ మూడవ మహాసభ..

తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 29








తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మూడో మహాసభ జనగామ పట్టణంలోని ఎన్ఎంఆర్ గార్డెన్స్ లో ఆదివారం ఏర్పాటుచేసిన మూడో మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు ఎదునూరి నరేష్ ఆధ్వర్యంలో జరిగినది మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కంచె ఐలయ్య మున్సిపల్ చైర్మన్ పోకల జమున జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు శ్రీ శ్రీ శ్రీ బాలప్ప స్వామి పీఠాధిపతి డాక్టర్ శ్రీనివాస్ స్వామీజీ,హాజరయ్యారు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని పెన్షన్ సదుపాయం కల్పించాలని వృత్తిదారులకు సంక్షేమ పథకాలు పెద్దపిట్ట వేయాలని స్థానిక సంస్థల్లో రజకుల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్త్రీలను రక్షన చట్టం కల్పించాలని వివిధ అంశాలపై భవిష్యత్తు కార్యాచరణ పై మహాసభలో డిమాండ్స్ ని ప్రతిపాదిస్తూ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా గోపి రజక మరొకసారి ఎన్ని కావడం సంతోషంగా ఉందని వారన్నారు,జాతీయ అధ్యక్షులు నడిమిటి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో 11 రాష్ట్రాలలో రజకు ఓబీసీగా ఉండడం చాలా బాధాకరమని ఆర్థిక రాజకీయ సంక్షేమాలు వెనుకంజులో ఉన్నారని కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ఎస్సీలు చేర్చాలని సంక్షేమ పథకాల పెద్దపిట్ట వెయ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం ఆలోచించి తెలంగాణలో తక్షణమే ఎస్సీ అంశాన్ని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రాన్ని పంపించాలని వారు అన్నారు..కంచె ఐలయ్య ప్రొఫెసర్ మాట్లాడుతూ.. వారు ఉతికిన బట్టలను నాయకులు వేసుకుంటున్నారు కానీ వారి కష్టాలని అర్థం చేసుకోవట్లేదని యూనివర్సిటీ అని కోటి ఉమెన్స్ కాలేజ్ కు నామకరణం చేయడం రానున్న రోజుల్లో చాకలి కులస్తులకు సంక్షేమ పథకాలు పెద్దపీట వేస్తూ అభివృద్ధి దిశగా వారిని నడపాలని ప్రభుత్వాన్ని కోరుతానని హామీ ఇచ్చారు అదేవిధంగా వారు కోరుతున్న డిమాండ్స్ ని న్యాయమేనా అని ప్రభుత్వం ఆలోచించాలని ఈ సందర్భంగా వారు అన్నారు..జనగామ ప్రథమ పౌరురాలు మునిసిపల్ చైర్మన్ పోకల జమున మాట్లాడుతూ..పట్టణంలో రజక కు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన పరిష్కారం చేసే దిశగా మేము ఉంటామని అదేవిధంగా వారి సంక్షేమ పథకాలు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రంథాలాయల చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ.. రజకుల జీవన విధానంపై స్పందిస్తూ నీటికి అంటరాని వారిగా కులవ్యవస్థత గురవుతున్నారని వారు అన్నారు అంతే కాకుండా సేవ రూపంలో ప్రధాన వృత్తి రజక వృత్తిని కావున రజక వృత్తిని ప్రభుత్వ ఆదుకోవాలని అన్నారు..కార్యక్రమంలో 33 జిల్లా కమిటీ సభ్యులు అధ్యక్షులు కార్యవర్గము సభ్యులు జనగామ పట్టణ కమిటీ రాజకీయ నాయకులు మహిళలు వృత్తిదారులు ఉద్యోగస్తులు మేధావులు యువత అధిక సంఖ్యలో పాల్గొని మూడోమసభ విజయ వంతం చేశారు..

# మొదటి పూర్వ విద్యార్థుల సమావేశంలో పాల్గొన్నా

## ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 29

హైదరాబాద్ పట్టణం లోని అబిడ్స్ తిలక్ రోడ్ లో గల రాజా బహదూర్ వెంకట రామరెడ్డి హాస్టల్లో ఈరోజు మొదటి పూర్వ విద్యార్థుల సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మరియు రోడ్డు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట రామరెడ్డి హాస్టల్ తో నాకు విడదీయలేని అనుబంధం ఉందని అలాగే ఈ హాస్టల్లో 1978-1978 వ బ్యాచ్ నాది ఇలాంటి ప్రోగ్రాంని కండాక్ట్ చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఈ ప్రోగ్రాం చేయడం వలన నాకు ఎంతగానో సంతోషంగా అనిపించింది ఈ హాస్టల్లో ఉండడం వలన నేను ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు మరియు ఈ హాస్టల్లో నా మిత్రులతో కలిసి గడిపిన జ్ఞాపకాలను నా నిజ జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేనని అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి , నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి , టిఎస్ పిబి చైర్మన్ చిన్న రెడ్డి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, మరియు లాల్ బహుదూర్ వెంకట రామరెడ్డి హాస్టల్ పూర్వ మిత్రుల బృందం మరియు హాస్టల్ నిర్వాహకుల బృందం తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు




# అమీన్ పూర్ గోశాల వార్షికోత్సవంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు

తెలుగు వెలుగు ప్రతినిధి పఠాన్ చేరు 2024 డిసెంబర్29

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుతో కలిసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గోశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడలో కామధేను జీవరక్ష సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల 14వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సెర్వీసెస్ అసోసియేషన్

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

, రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు రాష్ట్ర కో ఆర్డినేటర్ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి గార్ల అద్వర్యం లో సంగారెడ్డి జిల్లా ట్రెసా నూతన కమిటి ఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగినది.సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ట్రెసా అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లా ట్రెసా నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియచేస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వ్యక్తిగత ప్రయోజనాలు పక్కన పెట్టి పనిచేయాలని సూచించారు. రెవిన్యూ వ్యవస్థలో ఎన్ని సంఘాలు వచ్చిన, ట్రెసా మాత్రమే గట్టిగ నిలబడి పని చేస్తుందన్నారు. ట్రెసా కృషి వల్లనే జూనియర్ అసిస్టెంట్ టు సీనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ టు నాయబ్ తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ టు తహసీల్దార్, తహసీల్దార్ టు డిప్యూటీ కలెక్టర్ ప్రమోషన్లు ఇప్పించడం జరిగింది. గత ప్రభుత్వం రెవిన్యూ శాఖను నిర్వీర్యం చెయ్యాలని చూసింది. ప్రస్తుత ప్రభుత్వం రెవిన్యూ శాఖను ప్రక్షాళన చేసి రైతులు, ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుందని ఆ వైపుగా ఉద్యోగులు సహకరించాలని కోరారు. అనంతరం ట్రెసా సంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా కె. గంగాధర్ రావ్, కార్యదర్శిగా యమ్. కిరణ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు, పి. దశరథ్, కోశాధికారిగా కె. బాలరాజు (23) మందితో నూతన కమిటీని ఎన్నికల అధికారి నారాయణ రెడ్డి గారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు ప్రకటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సంగారెడ్డి, నారాయణ్ ఖేడ్, జాహిరాబాద్ డివిజన్ ల నుండి మరియు రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# భూమ్గొండేశ్వర వార్షికోత్సవంలో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 29

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భూమ్గొండేశ్వర ద్వితీయ వార్షిక మహోత్సవ కార్యక్రమానికి హాజరై భూమ్గొండేశ్వర విగ్రహానికి పూలమాలవేసి కురుమ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ, నాగలిగిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి, నాయకులు కిష్టయ్య మాస్టర్,సంజీవ్ కుమార్, జైపాల్, సంతోష్, గోపాల్, భూమయ్య, సతీష్, విట్టల్ తదితరులు ఉన్నారు.





# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి సంతాపం తెలిపిన ఆకాంక్ష ఫౌండేషన్

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ఆర్థిక సంస్కరణ కర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్నీడి వెంకట రామారావు అన్నారు. ఆదివారం కూకట్పల్లి మున్సిపల్ పరిధి వివేకానంద నగర్ డివిజన్ ప్రాంతంలోని వివేకానంద విగ్రహం ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినాలలో భాగంగా ఆయన చిత్రపటానికి ప్రవాతులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యాకన్న, సామాజిక కార్యకర్తలు చింది బద్రీనాథ్, మణి బాబు, యూసుఫ్, యెషోభు, సాయి కుమార్, నవీన్ కుమార్, విజయ లింగం, రేవని జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి జిలా తెలుగు వెలుగు ప్రతినిధి

ఆదివారం నాడు మున్నూరు కాపు సంక్షేమ సంఘం సదాశివపేట వారి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పిల్లోడి జయమ్మ, మరియు వీరశైవ లింగాయత్ అధ్యక్షులు చీలమల్లన్న చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సంక్షేమ సంఘం సభ్యులందరూ సంఘానికి కావలసిన హక్కుల కోసం ఐక్యమత్యంతో మెలగాలన్నారు.అనంతరం సంఘం సభ్యులు అతిథులకు పూలమాలవేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గంట శివన్న, ప్రధాన కార్యదర్శి ఏ వెంకటేశం, కోశాధికారి జగదీశ్వర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.



# ఘనంగా వీర్ బాల్ దివస్క

తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 29

సిక్కుల పదవ గురువు అయిన శ్రీ గురు గోవింద్ సింగ్ యొక్క నలుగురు కుమారులు పెద్దవారు ఇద్దరు యుద్ధంలో వీర మరణం పొందగా, చిన్న వాళ్ళిద్దర్నీ మొఘల్ రాజు సజీవ సమాధి చేశాడు. ధర్మం కోసం సత్యం కోసం పోరాడి వీర మరణం పొందిన వాళ్లకోసం ఈరోజు వీర్ బాల్ దివస్క జరుపుకుంటున్నామని సికిలిగర్ సమాజ్ హుజురాబాద్ 13వ వార్డు ఇందిరానగర్ మత పెద్దలు తెలిపారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నాడు దేశం కోసం సిక్కు మత సమాజం కోసం వారు చేసిన వీరోచిత పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సికిలిగర్ సమాజ్ హుజురాబాద్ 13వ వార్డు ఇందిరానగర్ మత పెద్దలు సర్దార్ గోపాల్ సింగ్, సర్దార్ హతీయర్ సింగ్, సర్దార్ ధ్యాల్ సింగ్, సర్దార్ ధర్మేందర్ సింగ్, చతర్ సింగ్, హీరా సింగ్, ఏ హీరా సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మలయాళీయుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ శివాలయంలో మలయాలీయుల ఆధ్వర్యంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజా కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ లు మలయాళీలు ఆనవాయితీగా నిర్వహించే పరా కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మలయాళీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వీరశైవ లింగాయత్ సమాజం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి వీరశైవ లింగాయత్ సమాజం వారి నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. హైదర్ నగర్ లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ హాల్ సమాజ గౌరవ అధ్యక్షులు, ఆల్ ఇండియా వీరశైవ మహాసభ రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేతి మహేష్ లో ముఖ్యఅతిథిగా పాల్గొనగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి సమాజ సభ్యులతో పాటు క్యాలెండర్లో ప్రకటనలు ఇచ్చిన వారందరికీ ఆహ్వానించి వారిని గౌరవ అధ్యక్షుల ద్వారా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమాజ కార్యవర్గ సభ్యులు అల్లిభద్రన్న అధ్యక్షులు తోపాటు బి. నర్సింలు, సుఖశాంత్, శివ శేఖర్ శ్రావణ్ కుమార్, మారుతి కూరే, మాణిక్యం, బస్వరాజ్, మల్లికార్జునప్ప విజయ్ ఇతర సమాజ సభ్యులు హాజరైనారు. ఈ సందర్భంగా సమాజం కార్యవర్గ సభ్యులు నేతి మహేష్ కు సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# పదేళ్లకు మారిన గ్రామీణ బ్యాంకు పేరు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 29**

నారాయణఖేడ్ పట్టణంలోనీ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ ) బ్యాంకు పేరు ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారుస్తూ బోర్డు ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 10 ఏళ్లకు ఆంధ్రప్రదేశ్ గా ఉన్నా బ్యాంక్ పేరును మారి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేశారు. ఒకటో తారీకు నుంచి ప్రజలకు సేవలు అందుబాటులోకి రానున్నాయని బ్యాంక్ మేనేజర్ తెలిపారు.




# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు.ఎస్ఐ లక్ష్మీ నరసయ్య.

**పాలక వీడు తెలుగు వెలుగు న్యూస్.**



నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లక్ష్మీ నరసయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ తరుపున పౌరు లందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలను పాటించాలని. నూతన సంవత్సర వేడుకలు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికి ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది.నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా (ఒకసారి పాత వార్తలను చూడండి) ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరారు.

# ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఉద్యమిస్తాం...

**తక్షణమే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి**

**దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కేంద్ర మంత్రి సన్మానం**

**కరీంనగర్, తెలుగు వెలుగు**

**డిసెంబర్, 29**

విద్యార్థుల 'ఫీజు రీయంబర్స్ మెంట్" మెత్తాన్ని సంక్రాంతి లోగా చెల్లించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన మాట మేరకు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఆదివారం స్థానిక ఎంపీ కార్యాలయంలో 'దీన్ దయాళ్' పేరిట తాను నిర్వహించిన కోచింగ్ సెంటర్ లో చదువుకుని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులను బండి సంజయ్ సన్మానించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు రాగుల నగేశ్ (జూనియర్ లెక్చరర్), అమర్ నాథ్ యాదవ్ (స్కూల్ అసిస్టెంట్), రాజశేఖర్, వెంకటేశ్ (సీఆర్పీఎఫ్), కార్తీక్, ప్రియాంక (గ్రూప్ 4) మాట్లాడుతూ "ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది మాతోసహా ప్రతి పేద విద్యార్థుల కల. డబ్బుల్లేక, కోచింగ్ తీసుకునే స్తోమత లేక ఆ కల నెరవేరుతుందో లేదోనని ఆందోళన చెందాం... అదే సమయంలో లోకసభ సభ్యులు బండి సంజయ్ మా కోసం ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉచిత భోజన, వసతి కల్పించారు. లక్షల వ్యయమయ్యే కోచింగ్ ను ఉచితంగా అందించారు.

సొంత ఖర్చులతో వారు నిర్వహించిన ఉచిత కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందడం ద్వారా మేము ఈరోజు ఉద్యోగం సాధించగలిగాము.. అందుకు ఆయనకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

హైదరాబాద్ వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకునే స్థోమత లేని నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంవల్లే ఈరోజు పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం తనకు సంతోషాన్ని ఇచ్చిందని సంజయ్ ఈ సందర్భంగా అన్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, బిశ్వాల్ కమిటీ 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రకటించి 4 ఏళ్లయినా... వాటిని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం భర్తీ చేయలేక పోయాయని ఆరోపించారు.అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చినకాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాట తప్పిందని విమర్శించారు. రాష్ట్రంలో కేవలం 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి, 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల నిరుద్యోగులు ఉద్యోగాలు రాని పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని 2022 అక్టోబర్ లో ప్రకటించిందని, ఇచ్చిన మాట మేరకు ఇప్పటి వరకు 9.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇస్తామని చెప్పి మాట తప్పిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

నిరుద్యోగ భృతి కింద రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక్కో నిరుద్యోగికి రూ.48 వేలు బకాయి పడిందన్నారు. వెంటనే ఆ బకాయిలన్నింటినీ చెల్లించాలని, తక్షణం 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని..లేనిపక్షంలో బీజేపీ పక్షాన ఆందోళనలు తప్పవన్నారు.ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, బకాయిల భారం మోయలేక యాజమాన్యాలు కాలేజీలు మూసుకునే దుస్థితి దాపురించిందన్నారు. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నాయన్నారు. ఫలితంగా ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నరని తెలిపారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి టెండర్లను ఆహ్వానించిన నరేంద్రమోదీ ప్రభుత్వానికి సంజయ్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కేంద్రం ఇచ్చిన సంక్రాంతి కానుకగా ఆయన అభివర్ణించారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి దాదాపు రూ.18 వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారని ఆ మొత్తాన్ని కేంద్రం భరించేందుకు సిద్దంగా ఉందని చెప్పారు.

మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గు చేటని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న పదేళ్లు సూపర్ ప్రధానిగా సోనియాగాంధీ కొనసాగుతూ ఆయనను రబ్బర్ స్టాంప్ గా మార్చిన విషయాన్నికాంగ్రెస్ మరిచిపోయినట్టుంద న్నారు. ప్రధానిగా మన్మోహన్ ప్రభుత్వం ప్రజాప్రతినిధ్యం చట్టంలోని నిబంధనలను సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొస్తే..ఆ ఆర్డినెన్స్ కాపీలను రాహుల్ గాంధీ చింపివేసి ఆయనను దారుణంగా అవమానించింది వాస్తవం కాదా అన్నారు.

కానీ బిజెపి ప్రభుత్వం దేశానికి మన్మోహన్ సింగ్ అందించిన సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించడమే కాకుండా, ఆయనకు ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు సిద్దమైందన్నారు. గతంలో ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహరావు మరణించిన సమయంలో ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన కాంగ్రెస్ నేతలకు మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు.





# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి బిజెపి

**తెలుగు వెలుగుమోత్కూరు మండలం డిసెంబర్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం రాజకీయపార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలడుగు బిజెపి గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు అమలు చేయడం లేదన్నారు. ఇది మాటల ప్రభుత్వమే గాని చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఇలాగే కొనసాగిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బూతు కమిటీ అధ్యక్షులు బరిగెల పుల్లయ్య,బరిగెల శేఖర్,ముక్కాముల గణేష్,వెండి రజనీకాంత్,బరిగెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# మన్నా ఫుల్ గాస్పల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు

**రాజేంద్రనగర్, డిసెంబర్ 28 తెలుగు వెలుగు:**

రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పల్ చర్చ్ లో డిసెంబర్ నెల చివరి ఆదివారం చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ నేతృత్వంలో మెన్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పురుషులు ఆరాధనలు నడిపించారు. ఆరాధనలకు బ్రదర్ డానియల్ అధ్యక్షత వహించగా, డి సాయిలు బృందం పాటలు పాడి వినిపించారు. బ్రదర్ సిహెచ్ జాన్ కీర్తనలు చదివారు . బ్రదర్ నాని సాక్ష్యం చెప్పి దేవుని మహిమ పరిచారు. అవసరతల కోసం బ్రదర్ డ్యానీ ప్రార్థన చేశారు. బైబిల్ సందేశాలను బ్రదర్ పాల జోబ్ అందజేశారు. క్రైస్తవ జీవితంలో శ్రమలు వస్తాయని, వాటిని ఎదుర్కొని దేవుని ఆశీర్వాదాలు పొందుకోవాలని సూచించారు. దేవుని రాజ్యాన్ని సంపాదించుకోవాలంటే ప్రతి దినము వాక్యము చదవాలని, సహనము కలిగి జీవించాలని సూచించారు. ప్రతి క్రైస్తవుడు మంచి సాక్షాన్ని కలిగి ఉండాలన్నారు. పురుషుల సహవాసంలో బ్రదర్ జాన్, బ్రదర్ డి గిరిదాస్, బ్రదర్ నాని, బ్రదర్ డ్యానీ తుదితరులు పాల్గొన్నారు.



# టైక్వాండో బెల్టులు బహుకరించిన సిఐ జి చరమందరాజు

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 29, తెలుగు వెలుగు :**



హుజూర్నగర్ పట్టణంలో తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ %జు%. అంబేద్కర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు పాల్గొని టైక్వాండో బెల్టులను ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ టైక్వాండో విద్యార్థినీ విద్యార్థులు అందరూ నేర్చుకొని శారీరక ఆరోగ్యం, స్వీయ రక్షణ, క్రమశిక్షణ నేర్చుకోవాలన్నారు. సర్టిఫికెట్లకు విద్యా ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో ఎగ్జామినర్ అనిల్ కుమార్ మరియు సూర్యపేట జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఇన్చార్జి సెక్రెటరీ ,కోచ్ అంబేద్కర్ పాల్గొన్నారు

# ఫిల్మ్ క్రిటిక్స్ సంస్థ ఎప్పుడూ మా అనుబంధ సంస్థే

## – టియుడబ్ల్యుజే అధ్యక్షులు విరాహత్ అలీ

**హైదరాబాద్:డిసెంబర్28 తెలుగు వెలుగు**

ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఎప్పుడూ తమ అనుబంధ సంస్థేనని, దశాబ్దాలుగా ఆ సంస్థ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోనే కొనసాగుతోందని, ఇక ముందు కూడా కొనసాగుతుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అధ్యక్షులు విరాహత్ అలీ స్పష్టం చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోని ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్‌కు చెందిన కార్యాలయాన్ని తిరిగి తమకు స్వాధీనం చేయాలని ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కొండేటి సారధ్యంలో శనివారం మధ్యాహ్నం టియుడబ్ల్యుజే అధ్యక్షులు విరాహత్ అలీని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువా, పూలబొకేతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు లక్ష్మణరావు గారు మాట్లాడుతూ... ఎన్నో దశాబ్దాలుగా ఇదే బిల్డింగ్ కేంద్రంగా మా సంస్థ నడుస్తోంది. ఇటీవల కొంత రాకపోకలు నెమ్మదించడం కరెక్టే. అయితే ఇక నుంచి రెగ్యులర్‌గా మా కార్యకలాపాలు ఇక్కడి నుంచి కొనసాగుతాయి అన్నారు.

ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కొండేటి మాట్లాడుతూ...బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌కు క్రిటిక్స్ సంస్థకు ఉన్న అనుబంధం తల్లీ బిడ్డల బంధం. అది ఎప్పటికీ కొనసాగాలనే కోరుకుంటున్నాము. ఇక నుంచి రెగ్యులర్‌గా కార్యక్రమాలు ఇక్కడి నుంచే కొనసాగిస్తాం. మా కార్యాలయాన్ని తిరిగి మాకు అప్పగించాల్సిందిగా టిడబ్ల్యుజె అధ్యక్షుల ను కోరుతున్నాం అన్నారు. ఫిలిం క్రిటిక్స్ మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ... ఫిలిం క్రిటిక్స్ సంస్థ ఎప్పుడో పురుడుపోసుకుంది. సుదీర్ఘకాలంగా ఇదే బిల్డింగ్‌లో కొనసాగుతూ వస్తోంది. ఎప్పుడూ ఎక్కడికీ మారలేదు.. మారబోదు కూడా. ఇక ముందు కూడా టియుడబ్ల్యుజే అనుబంధ సంస్థగానే కొనసాగుతుంది అన్నారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...

ఈ ప్రెస్‌క్లబ్ అనేది క్రిటిక్స్‌కు పుట్టిల్లు. దీనితో మా అసోసియేషన్‌కు ఉన్న బంధం పేగుబంధం లాంటిది. ఫిలిం క్రిటిక్స్‌కు కేరాఫ్ ఎప్పటికీ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ మాత్రమే అన్నారు.టియుడబ్ల్యుజే అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ... ఫిలిం క్రిటిక్స్ అనేది ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న సంస్థ. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అప్పటి నుంచి ఆ సంస్థకు కార్యాలయం ఉంది. అయితే ఇటీవల వారు తమ కార్యాలయాన్ని ఉపయోగించుకోక పోవడంతో మరో సోదర సంస్థ దాన్ని వినియోగించుకుంటోంది. అది ఎప్పటికీ క్రిటిక్స్ కార్యాలయమే. మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇక్కడ మీ కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చు. ఇంతకు ముందులా రెగ్యులర్‌గా క్రిటిక్స్ ఇక్కడ తమ కార్యకలాపాలు నిర్వహించుకుంటే బాగుటుంది అని నా ఫీలింగ్. ఫిలిం క్రిటిక్స్ సంస్థ ఎప్పటికీ మా అనుబంధ సంస్థే. ఇప్పటికీ టియుడబ్ల్యుజే క్యాలెండర్,డైరీలో ఆ విషయాన్ని పేర్కొంటూనే ఉంటాం. క్రిటిక్స్‌కు ఎప్పుడూ అండగానే ఉంటాం అన్నారు.

ఈ కార్యక్రమంలో క్రిటిక్స్ ట్రెజరర్ హేమసుందర్, మాజీ సెక్రటరీ జనార్ధన్, సీనియర్ ఫిలిం జర్నలిస్ట్‌లు గిరిధర్, మణిగోపాల్, మురళి, ఆర్.కె. చౌదరి, 'సింహాసనం' సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# పెద్దగట్టు జాతరకు 100 కోట్లు కేటాయించాలి

## గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల నల్లగొండ జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్

**మాడుగులపల్లి డిసెంబర్ 29 తెలుగు వెలుగు**

మాడుగులపల్లి మండల కేంద్రంలో ఆదివారం యాదవ సంఘం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం గొర్రెల పెంపకందారుల సంఘాల నల్గొండ జిల్లా కార్యదర్శి ఊరుబండి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది ఈ జాతరకు భారతదేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారు జాతర దగ్గర పడుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని పెద్దగట్టు జాతరకు 100 కోట్లు కేటాయించాలని తక్షణమే పాలకవర్గాన్ని నియమించాలని ఫిబ్రవరి 16 నుంచి 20 వరకుజాతర జరుగుతుంది కాబట్టి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం మరుగుదొడ్లు పార్కింగ్ రవాణా వ్యవస్థని పటిష్టపరిచేటందుకు సీసీ కెమెరాలు సిసి రోడ్లు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పనులు జరిపించాలని స్థానిక అధికారులు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి పెద్ద గట్టును అభివృద్ధి పరచాలని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల నల్లగొండ జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు ఊరిబిండి సైదులు యాదవ్,తగుళ్ల వెంకన్న, మండల నాయకులు ఆవుల రవి యాదవ్, బొర్రాజు నాగరాజు యాదవ్,కొమ్ము నాగయ్య ఉరిబిండి నాగరాజు తగుల శివ యాదవ్ అశోక్ కునుకుంట్ల వెంకన్న లింగయ్య కొండయ్య వెంకన్న శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం 2025 క్యాలండర్ ఆవిష్కరణ...

## క్యాలెండరు ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్....

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 29తెలుగు వెలుగు**

జగిత్యాల వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆవరణలో ఈ రోజు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ రావు, కోశాధికారి కృష్ణారావు మాజీ అధ్యక్షులు రాజేశ్వరరావు,వొద్దినేని పురుషోత్తం రావు,ముప్పాళ్ళ రాంచందర్ రావు, యాచామనేని వెంకటేశ్వర రావు,సలహా మండలి సభ్యులు కొలుగూరి దామోదర్ రావు,కార్యవర్గ సభ్యులు,వెలమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో వుండాలని , తన సహాయం వెలమ సంక్షేమ మండలి కి ఎల్లపుడూ వుంటుందని తెలిపారు.అనంతరం జగిత్యాల వెలమ సంక్షేమ మండలి సభ్యులను మెన్నేని తిరుమల్ రావు మరియు వేణు గోపాల్ రావు (%దీవం% కాలేజీ ప్రిన్సిపాల్ )గార్లు సన్మానించారు





# సాయం చేద్దాం సహకరిద్దాం – ముందుకు పోదాం

## - అనుక్షణం అంకితభావంతో డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ......

## హుజూర్ నగర్ జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమంలో పాప కొండపల్లి శ్రీ లక్ష్మీ పుట్టినరోజు వేడుకలు...

**హుజూర్ నగర్: తెలుగు వెలుగు**

లిఅనంతరం %ణూ=% ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ, కొండపల్లి ఉషా గోపి %ణ/ా% కొండపల్లి శ్రీ లక్ష్మి కూతురు పుట్టినరోజు అని కుటుంబ నాకు ఫోన్ చేసి మా కూతురు పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు బియ్యం పంపిణీ అని చెప్పడంతో వెంటనే జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమం ఫౌండర్ ధన్ పాల్ గారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే వాళ్ళ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి 25 కేజీ బియ్యం ఇవ్వడం జరిగింది అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ నా కూతురు పుట్టినరోజు ఈ చిన్నపిల్లల అనాధాశ్రమంలో జరుపుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు,దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చిన్నపిల్లలు దేవునితో సమానమని అంటారు కదా. మరి ఈ చిన్నపిల్లల పట్ల ఆ దేవునికి చిన్నచూపు ఎందుకో... ఏ దిక్కు లేని ఈ పసిపిల్లలు కూడా మన బిడ్డల లాంటివారే కదా. ఎందుకు అమ్మానాన్న లేని ఇలాంటి అనాధ పిల్లలపై కనికరం ఉండదు..పిల్లలు దైవంతో సమానము. పెద్దలు చిన్నలు మిత్రులు అందరూ ఆలోచించండి మన వంతుగా చేసే సహాయం ఇలాంటి అనాధ పిల్లలకు చేసే సాయం వాళ్లకి ఒక రోజు ఆకలి తీరుస్తుంది అన్నారు, ఈ కార్యక్రమంలో, బొల్లెద్దు అరుణ్ మరియు ఆశ్రమం పిల్లలు తదితరులు పాల్గొన్నారు



# నూతన సంవత్సర వేడుకలు ప్రజలకు ఇబ్బంది కలిగించిన

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

## స్థానిక ఎస్సై ఎస్.కృష్ణయ్య

**తెలుగు వెలుగుయాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 29**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు యం మండలం నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూర్ (ఎం) ఎస్.ఐ ఎస్.కృష్ణయ్య తెలిపారు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది.నూతన సంవత్సరం రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు,మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు,బైకులు,కార్లను ఇస్తే.వారు ఆ వాహనాలను వేగంగా,నిర్లక్ష్యంగా లేక మద్యం,మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది.కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలి.న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు,అతివేగం,ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది.న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును.31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుతున్నామని.

అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా,లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు.

# పోలీసుల మరణ మృదంగం.. ప్రభుత్వానికి పట్టింపు లేదా.. హరీశ్‌రావు ఆగ్రహం



రాష్ట్రంలో వరుసగా పోలీసు కానిస్టేబుళ్లు ఆత్మహత్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు స్పందించారు. ములుగు జిల్లాలో ఎస్సై, సిద్దిపేటలో కానిస్టేబుల్ కుటుంబం, కామారెడ్డిలో ఎస్సై, కానిస్టేబుల్.. ఇవాళ సిరిసిల్లలో కానిస్టేబుల్ కుటుంబం, మెదక్ కుల్చారంలో హెడ్ కానిస్టేబుల్ స్వల్ప కాల వ్యవధిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులే వరుసగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. వరుసగా పోలీసులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదా అని ప్రశ్నించారు. శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన రక్షకుల జీవితాలకే రక్షణ కరవైందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిళ్లు, పెండింగ్ హామీలను తీర్చడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పోలీసులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నదని తెలిపారు. ఈ ఆత్మహత్యలపై నిజానిజాలు వెలుగులోకి రావడానికి శాఖాపరమైన దర్యాప్తు చేయాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీని విజ్ఞప్తి చేశారు. పోలీసుల్లో ఆత్మహత్యల ఆలోచనలు రాకుండా సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ నిర్వహించాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పోలీసు మిత్రులారా.. సమస్యలు ఏమైనప్పటికీ ఆత్మహత్యలు పరిష్కారం కాదని హరీశ్‌రావు సూచించారు. ఎంతో కష్టపడి పోలీసు ఉద్యోగాలు సాధించారని.. మీ కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకండి అని హితవు పలికారు. విలువైన జీవితాలను కోల్పోవద్దని సలహానిచ్చారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన పోలీసులు ఆత్మస్థైర్యంతో విధులు నిర్వహిస్తేనే సమాజానికి భద్రత ఉంటుందన్నారు.

# మూసీ ఆక్రమణలపై చర్యలుంటాయి

## నివాస గృహాలు కూల్చం.. కమర్షియల్ నిర్మాణాలను కూల్చేస్తాం
## యజమానులకే కాదు.. కిరాయిదారులకూ నోటీసులిస్తాం
## కొందరు అధికారులపై చర్యలకు సిఫారసు చేస్తున్నాం
## త్వరలోనే హైడ్రా పోలీస్‌స్టేషన్, ఎఫ్ఎం రేడియో ఏర్పాటు
## కొత్త సంవత్సరంలో దూకుడుగా వెళ్తాం
## వార్షిక సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

సిటీబ్యూరో:మూసీ రివర్‌ఫ్రంట్ బోర్డుతో తమకు సంబంధం లేదని, అయినప్పటికీ మూసీ ఆక్రమణలపై చర్యలుంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. నాలా వెడల్పులకు సంబంధించిన సమాచారం తీసుకుంటున్నామని , మూసీలో ఎక్కడెక్కడ ఆక్రమణలు జరిగాయో.. తమకు తెలిసిన చోట కూడా బిల్డర్స్‌కు చెప్పామని వారు తొలగించారని చెప్పారు. రాబోయే సంవత్సరంలో మూసీ ఆక్రమణలపై బిల్డర్స్‌ను ప్రాసిక్యూట్ చేస్తామని రంగనాథ్ అన్నారు. హైడ్రా ఏర్పడిన తర్వాత తమ పనితీరు, రాబోయే సంవత్సరంలో ఎలాంటి కార్యాచరణతో ముందుకెళ్తామన్న విషయాలపై శనివారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఏవీ రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. జూలై 19న హైడ్రా ఏర్పాటైందని, ఓఆర్ఆర్ లోపల 2వేల చదరపు కిలోమీటర్ల మేర హైడ్రా పరిధిలోకి వస్తుందని, తెలంగాణలో 35 శాతం జనాభా తమ పరిధిలో ఉంటారని రంగనాథ్ తెలిపారు.

# చేనేత సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**తెలుగు వెలుగుమోత్కూరు మండలం డిసెంబర్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ఈ నెల 30న చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం లో చేనేత నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కూమార్ కోరారు. ఆయన మోత్కూర్ ప్రెస్ క్లబ్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పదిహేను రోజుల పాటు రాష్ట్రం లోని చేనేత కేంద్రాలలో సమస్యలపై అధ్యయన యాత్ర నిర్వహించి సమస్యలు తెలుకోవడతో పాటు ముఖ్యమంత్రి, చేనేతమంత్రి తుమ్మల నాగేశ్వరారావు లను కలసి సమస్యలు విన్నవించామని తెలిపారు.ఉపాధి కోల్పోతున్న చేనేత కార్మికుల ఆదుకోవాలని పరిశ్రమ పరిరక్షణ కోసం ఉద్యమ కార్యచరణ రూపొందించెందుకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశనికి ముఖ్య నాయకులు హాజరు అవుతున్నందున చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు పాల్గొన్నారు.




# సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారు -ఎమ్మెల్యే కుంభం

**తెలుగు వెలుగువలిగొండ మండలం డిసెంబర్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని దేవీశ్రీ గార్డెన్లో నిర్వహించిన వలిగొండ మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఆర్యవైశ్యులు సమాజంలోని పేదలకు ఆర్థికంగా, సామాజికంగా సేవచేయటంలో ముందుంటారని, సమాజంలో ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయంగా ముందుకు రావాలని ఆయన అన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలిఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని రాష్ట్ర ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండల, పట్టణ, యువజన సంఘాల ప్రమాణ స్వీకారమహోత్స్వరంలో పాల్గొని మండల కమిటీ అధ్యక్షులుగా బెలిద నాగేశ్వర్ ను, పట్టణ కమిటీ అధ్యక్షులుగా దోగిపర్తి సంతోష్ ను, యువజన కమిటీ అధ్యక్షునిగా రేగూరి అమరేందర్ తో పాటు వివిధ కమిటీల సభ్యులను పదవీ ప్రమాణ స్వీకారం చేయించి ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా రంగంలో, వ్యాపార రంగంలోనే కాకుండా ఉద్యోగ పరంగా రాజకీయ పరంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంగం జిల్లా అధ్యక్షులు మల్లాగారి శ్రీనివాస్, బేజిగం సంతోష్, నోముల నాగేష్ ,గౌరీశెట్టి అశోక్, చీకటిమల్ల వీణ, చీకటిమల్ల వెంకటేశ్వర్లు ,వివిధ మండలాల అధ్యక్షులు, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి , భీమా నాయక్ , కొమ్మిరెడ్డి నరేష్ రెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్ , కొండూరు భాస్కర్ గౌడ్ , ఐటి పాముల రవీంద్ర,బడుగు సత్యనారాయణ, బందారపు లింగస్వామి ,బోల సుదర్శన్ ,రాచకొండ కృష్ణ , బాల నరసింహ, రమణారెడ్డి, బత్తిని వరుణ్ గౌడ్, బత్తిని నగేష్ గౌడ్ , కొందూరు సాయి గౌడ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు జరగలేవు.. పోలీసులకు సంధ్య థియేటర్ లేఖ

తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఇచ్చిన నోటీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం సమాధానమిచ్చింది. ఆరు పేజీల లేఖను పోలీసులకు పంపించింది. థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని పోలీసులు ఇచ్చిన షోకాజ్ నోటీసులపై స్పందించింది. తమకు అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపింది. గత 45 ఏళ్లుగా థియేటర్ నడుపుతున్నామని.. కానీ ఎన్నడూ ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదని పేర్కొంది. గతంలో పలు సినిమాల విడుదల సమయంలోనూ చాలామంది హీరోలు థియేటర్‌కు వచ్చిన విషయాన్ని గుర్తు చేసింది.

పుష్ప 2 ప్రీమియర్ షో సమయంలో 80 మంది థియేటర్ సిబ్బంది విధుల్లో ఉన్నారని తెలిపింది. ఈ నెల 4, 5వ తేదీల్లో థియేటర్ నిర్వహణను మైత్రీ మూవీస్ తీసుకుందని పేర్కొంది. తమ థియేటర్‌లో కార్లు, బైక్‌లకు ప్రత్యేక పార్కింగ్ ఉందని వివరించింది.




# సిద్దలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం నేరడగం వాల్ పోస్టర్లను బ్యానర్లను ఆవిష్కరించిన మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

**మక్తల్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారిని సన్మానించిన మఠం పీఠాధిపతి శ్రీ పంచమా సిద్ధలింగ స్వామి.**

**మాగనూరు తెలుగు వెలుగు**

.మాగనూర్ మండల నేరడగం గ్రామంలో సిద్దలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం లో ఆదివారం 2025 మార్చ్ 16 17 18 జరుగును నేరడగం జాతర మహోత్సవ మరియు మూడవ సిద్ధలింగ స్వాముల 60వ పుణ్యారాధన షష్టబ్ది సమారంభ సందర్భంగా ఏర్పాటుచేసిన పరిశీలన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మక్తల్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి మఠం పీఠాధిపతి శ్రీ పంచమా సిద్ధ లింగ స్వాములు మాట్లాడుతూ శ్రీమఠం లో మార్చ్ 16 17 18 రోజు జరిగే ఉచిత సామూహిక వివాహాలు 1111 ముత్తయిదలకు వడి నింపే కార్యక్రమ గోశాల ఉద్ఘటన మరియు గోపూజ అనాధ శరణాలయ ప్రారంభోత్సవం రక్తదానశిబిరం ప్రవచనము గోపుర ఉద్ఘటనము కలసహరోనాము జాతర ఉత్సవాలు కార్యక్రమాల గురించి మాట్లాడాడు మక్తల్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ స్వామి వారు చేపట్టిన కార్యక్రమాలు మనమందరం కలిసి దిగ్విజయంగా చేసుకుందాం మన ప్రాంతంలో నేరడగం మఠం ఒక ఆధ్యాత్మి క్షేత్రంగా నిలుస్తుంది. మార్చి నెలలో స్వాములవారు చెప్పినా కార్యక్రమానికి మూల భూత సౌకర్యంగా రవాణా సౌకర్యం నీటి సౌకర్యం విద్యుత్ అలంకార సౌకర్యం మిగతా సౌకర్యానికి సంపూర్ణంగా దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మనమందరం దిగ్విజంగా చేసుకుందాం మన బాధ్యత అని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మక్తల్ మాజీ జడ్పీటీసీ లక్ష్మి రెడ్డి నేరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ మాగనూర్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నేరడగం విద్యాసాగర్అంజనేయులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఐఎన్టియుసి జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 29**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుబంధ సంఘం భారతదేశానికి స్వాతంత్రం రాకముందు కార్మికుల అవసరాల కోసం పుట్టిన కార్మిక సంఘం ఐఎన్టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా 2025 నూతన క్యాలెండర్ ను ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్, ఆలేరు పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, ఐ ఎన్ టి యు సి జిల్లా సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాదగిరి, చంద్రం,లింగం, మజీద్,నాగరాజు,సిద్ధులు, వెంకటేష్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**తెలుగు వెలుగు మోత్కూరు మండలం డిసెంబర్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అడ్డగూడూరు మండలంలోని తన సొంత గ్రామం ధర్మారంలో తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ తో పొలాన్ని దమ్ము చేసి పొలంలో ఎడ్ల బండి పై వరి నారు పంచి వేసి వ్యవసాయ కూలీలతో వరి నాట్లలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరితో కలిసి పని చేస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులకు వ్యవసాయం పండగాలా మారింది అన్నారు.





# పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

## టీచర్స్ భవన్ మిగులు పనులు మంజూరుకి కృషి

**తెలుగు వెలుగు బ్యూరో జగిత్యాల న్యూస్ (డిసెంబర్ 29):**

జగిత్యాల్ పట్టణ అభివృద్ధికి 100 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినమని అవి మంజూరు కాగానే అసంపూర్తిగా ఉన్న టీచర్స్ భవన్ కాంపౌండ్ వాల్ మిగతా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పిఆర్టియు టిఎస్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు సుధాకర్ రెడ్డి మంజూరు చేసిన టీచర్స్ భవన్ మిగులు పనులు పూర్తి చేస్తానని విద్యాభివృద్ధి కోసం జగిత్యాల జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మరియు ఏకలవ్య పాఠశాల త్వరలోనే మంజూరు కాబోతున్నాయని వారన్నారు రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అయినా పిఆర్టియు టీఎస్ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి శాసనమండలి ఎన్నికల్లో మిగతా సంఘాలను కలుపుకొని పోటీ చేయాలని వారన్నారు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి సమస్యలు పరిష్కరించాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ శాసనమండలి అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ సరెండర్ మెడికల్ బిల్లుల మంజూరు చేపిస్తాని సిపిఎస్ రద్దు కొరకు ప్రయత్నిస్తాను 20 రోజులు నుండి సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని వారన్నారు అనంతరం శాసనసభ్యులు 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం ఈ మాసంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను శాసనసభ్యులు సన్మానించారు శాసనసభ్యులను మున్సిపల్ చైర్ పర్సన్ ను పి ఆర్ సి టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ సన్మానించారు ఈ కార్యక్రమంలో 2025 క్యాలెండర్ దాత ప్రవీణ్ చంద్ర మహిళా సభ్యులు జమున శశికళ అనిత చందన ప్రశాంతి శ్రీదేవి మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు



# వైభవంగా సుందరేశ్వర స్వామికి ఫలపంచామృతాభిషేకం

**భోలాశంకరుడైన సుందరేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ,**

**కరీంనగర్ తెలుగు వెలుగు**

మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో భోలాశంకరుడైన సందరేశ్వర స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.





# అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉంటా

- నిరుద్యోగులకు ఉద్యోగ రూపాకల్పనలో ముందుటా..
- మంచిర్యాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ తెలుగు వెలుగు**

రాబోయే రోజుల్లో అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉండి నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో తన వంతుగా కృషి చేస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లాస్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు బ్యాంకు ఉద్యోగులు ఇన్సూరెన్స్ ఉద్యోగులు మెడికల్ రిప్రెజెంటివ్స్,మైన్స్ లో పని చేసే పట్టభద్రులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్ , ఎంటెక్ చదువుకున్న 70 శాతం మంది యువత సింగరేణి మైన్స్ లో పనిచేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలును తూచా తప్పకుండా అమలు చేస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు ఇచ్చిందని..ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకుండా మిగతా నాలుగు సంవత్సరాలు కూడా అదే విధంగా ఉద్యోగ రూపకల్పనలో ముందుండాలని ఆకాంక్షించారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని.. యాజమాన్యాలు మూడోసారి సమ్మె చేయడానికి పావులు కదుపుతున్నారని అన్నారు .. గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత తో కూడిన (మినిమం పే స్కేల్) అమలుతో పాటు వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మె చేస్తున్నారని.. ఉట్నూర్ లో ఐటీడీఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి

%హూూ-xణూ% ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు... కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సమ్మెలు మంచి పరిణామం కాదని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కస్తూర్బా టీచర్లు సమ్మె విరమించి విధుల్లో హాజరయ్యే విధంగా ఏదైనా హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అన్ని గ్రంధాలయాలు మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తారని అన్నారు.. బీసీ ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్లో ఫుల్ టైం ఎంప్లాయిస్ మరియు ట్రైనర్స్ ను నియమించి నిరంతరం ట్రైనింగ్ ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.. వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో 450 మంది బిఈడి పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి యువకులకు టెట్ కోచింగ్ ఇవ్వడం





జరిగిందని గుర్తు చేశారు.. రాబోయే పట్టణ భద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..

# హక్కుల నేత మాధవరావు మృతి తీరనిలోటు.

- మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడుఆత్రం బుజంగ రావు.

**జన్నారం29డిసెంబర్( తెలుగు వెలుగు)**

మానవ హక్కుల వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షులు,న్యాయవాది గొర్రెపాటి మాధవరావు మృతి ప్రజా హక్కులకు తీరనిలోటని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం బుజంగ్ రావు పేర్కొన్నారు.శనివారం రాత్రి నిజామాబాద్ లోని ఆయన నివాసంలో హక్కుల నేతలతో కలిసి పార్థివ దేహానికి నివాళులర్పించారు.ఆదివారం కుటుంబ సభ్యులు వైద్య విద్యార్థుల కోసం మాధవరావు శరీరాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆత్రం బుజంగ్ రావు మాట్లాడారు. నేత్రదానమై..ఇతరులకు చూపునై..శరీర దానంతో వైద్య విద్యార్థులకు ప్రయోగ పాఠమై భావితరాలకు ఆదర్శమైనిలిచిన మాధవరావుకు జోహార్లు అని అన్నారు.తనతో పాటు అనేక మంది అభాగ్యులకు న్యాయవాదిగా బాసటగా నిలిచి వారి పక్షాన పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, పలువురు రాష్ట్ర, జిల్లాహక్కుల నేతలు పాల్గొన్నారు.




# ఆత్మకూర్ ఎస్ ఐ ని కలసిన మండల కాంగ్రెస్ నాయకులు.

**ఆత్మకూర్, తెలుగు వెలుగు డిసెంబర్ 29,**

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ తిరుపతి ని ఆత్మకూర్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వంగా కలసి పూల గుచ్చాలు ఇచ్చి శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కుండే కృష్ణం రాజు, నీరుకుల్ల మాజీ వార్డ్ మెంబెర్ అర్షం రాజకుమార్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబెర్ కొలగాని నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచినకార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

**కరీంనగర్ తెలుగు వెలుగు**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుటపల్లి పరిధిలోని అంబేద్కర్ నగర్ నివాసి జంగాపల్లి శంకర్ ఇల్లు ( రేకుల షెడ్డు) శనివారం అగ్ని ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో ఇంట్లోని నిత్యవసర వస్తువులు విద్యుత్ పరికరాలు మొత్తం కాలిపోయాయి. స్థానిక ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ బాధితులకు అండగా నిలిచి, తన సొంత ఖర్చులతో ఆ నిరుపేద కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులు , విద్యుత్ సామాగ్రి ని అందించారు.



# ఇసుక లారీల దుమ్ము తో ప్రజల ఇక్కట్లు....

**భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ డిసెంబర్ 29 తెలుగు వెలుగు**

మహాదేవపూర్ మండలం లోని పలు గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇసుక రీచ్ ల నుండి వందలాది ఇసుక లారీలు మహాదేవపూర్ మీదుగా పట్టణాలకు వెళుతున్న క్రమంలో మండల ప్రధాన రహదారిపై దుమ్ము ధూళి విపరీతంగా లేస్తుండడంతో పాదాచారులు, వాహనదారులు, వ్యాపార సముదాయకులు ఇక్కట్లు పడుతున్నారు. లేస్తున్న దుమ్ముతో ఆరోగ్యాలు చెడిపోవడంతో పాటు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టీజీఎండిసి ప్రాజెక్టు అధికారి శ్రీరాములు స్పందించి వెంటనే దుమ్ము సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలు కరెంటు సబ్స్టేషన్ నుండి, పెట్రోల్ పంపు వరకు ట్యాంకర్ ద్వారా నీటిని కొట్టి దుమ్ము ధూళి తలెత్తకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



# జాన్ పహాడ్ చెరువును,చెక్ డ్యామ్ ని రిజర్వాయర్ చేయాలని వినతి మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు

**పాలక వీడు న్యూస్.తెలుగు వెలుగు**

కృష్ణా నది వద్ద నూతనంగా నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి జాన్ పహాడ్ చెరువును ప్రత్యేకంగా రిజర్వాయర్ చేయుటకు నేరుగా జానపాడు చెరువుకు నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని జాన్ పహాడ్ గ్రామానికి చెందిన రైతులు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ఆధ్వర్యంలో ఐడిసి డి. ఇ. నవీన్ కాంత్ కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఇదే విధంగా జాన్ పహాడ్ చెక్ డాం కూడా లిఫ్ట్ వాటర్ అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో తాగు నీటికి కూడా ఇబ్బంది లేకుండా కృష్ణానది నీరు ఉపయోగంలోకి రావాలంటే కచ్చితంగా జాన్ పహాడ్ చెరువులో రిజర్వాయర్ గా మార్చాలని కోరారు. దీని పై డిఈ రైతుల అభ్యర్థన మేరకు అనుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. అలాగే జాన్ పహాడ్ చెక్ డాం కూడా లిఫ్ట్ వాటర్ అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వి.సుబ్బారావు కోరారు.దీని మూలాన ఇలాంటి ఏర్పాటు చేయడం వల్ల జాన్ పహాడ్, కొత్త తండా, చెరువు తండా,కల్మెట్ తండ ,దర్గా పరిసర ప్రాంతాలకు సాగునీరే కాకుండా ప్రత్యేకంగా త్రాగునీరు కూడా శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేసినట్లు అవుతుందని సుబ్బారావు , అవసరమైతే ఈ విషయాన్ని నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు. ఈ విషయమై డిఈ సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని రైతులకు సానుకూలంగా స్పందించారు.తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వూట్ల వెంకటేశ్వర్లు,కూరపాటి కోటయ్య, కాటూరి పుల్లారావు, నాగెండ్ల ఆంజనేయులు, ఆవులమంద వెంకటేశ్వర్లు షేక్ సైదా మస్తాన్,తదితర రైతులు పాల్గొన్నారు.





# నూతనోత్సాహాన్ని నింపిన ఆల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ స్పెక్ట్రమ్ వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ తెలుగు వెలుగు**

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని మరియు వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం నింపాలని తద్వారా వారికి సమాజంలో తగిన గుర్తింపు లభించడమే కాకుండా అవకాశాలు సైతం మెరుగుపడతాయని మల్లేశం ,చైర్మన్, జిల్లా గ్రంధాలయ సంస్థ, కరీంనగర్, రుద్ర రాజు, చైర్మన్, పురపాలక సంఘం, కొత్తపల్లి మరియు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో టెక్నో పాఠశాలలో ఆట్టహాసంగా నిర్వహించినటువంటి స్పెక్ట్రమ్ (పాఠశాల వార్షికోత్సవ వేడుకలు) కు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాత విగ్రహానికి పూజా నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వైభవాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతామని మరియు విజయవకాశాలను మెరుగుపరచుకోవచ్చని తెలుపుతూ నేటి సమాజంలో సమయం భావం వలన చాలావరకు సాంస్కృతిక కార్యక్రమాలకు సమయం కేటాయించలేకపోతున్నారని కానీ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించి వాటిలోని మాధుర్యాన్ని స్వీకరించినట్లయితే కార్యకలాపాలు చాలా ఉషారుగా కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వైభవాన్ని చాటి చెప్పేదందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారాధ్యంలో నిధులను కేటాయిస్తూ కళలను పెంపొందిస్తున్నారని చెప్పారు. లిఅల్ఫోర్స్ విద్యా సంస్థల్లో నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా ప్రణాళికలను రూపొందిస్తూ వాటి ప్రాముఖ్యతను విద్యార్థులు తెలియజేయడం చాలా గొప్ప విషయమని మరియు ఇతర విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ విద్యను అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

గౌరవ అతిథి రుద్రరాజు మాట్లాడుతూ విద్యార్థులు రోజువారి కార్యక్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలని మరియు వాటిలో పాల్గొనే వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు. లినరేందర్ రెడ్డి సాధ్యంలో విద్యార్థులకు అన్ని విధాలుగా చేయూతనిచ్చి మరియు వారి అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవడం తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఒక గొప్ప వరమని చెప్పారు. లిఅల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ పరిరక్షించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. లివిద్యాసంస్థల ద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా సాంస్కృతిక సంస్థలకు అన్ని విధాలుగా చేయూతనిస్తున్నామని మరియు వాటి అభివృద్ధికి పలు ప్రణాళిక రూపొందించి చక్కగా అమలు చేస్తున్నామని పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తూ వివిధ స్థాయిలకు ఎంపిక చేస్తూ చేస్తూ విజేతలుగా నిలుపుతున్నామని చెప్పారు వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి నృత్యాలు,నాటికలు అనిపించినటువంటి గేయాలు చాలా ఆలోచింపచేసాయి. అదే విధంగా వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు-. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# విజయవాడలో 256 అడుగుల

# రామ్ చరణ్ భారీ కటౌట్..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం గేమ్‌ఛేంజర్ తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి? కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్.అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు రామ్ చరణ్. ఈ సినిమా విడుదల సందర్భంగా విజయవాడ బృందావన కాలనీలోని వజ్రా మైదానంలో 256 అడుగుల రామ్‌చరణ్ భారీ కటౌట్ ఏర్పాటు చేశారు అభిమానులు. ఈ కటౌట్‌ను నేడు సాయంత్రం లాంఛ్ చేశారు నిర్వాహకులు. అఖిల్ భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు, రామ్‌చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేయగా ఇంత భారీ స్థాయిలో కటౌట్ పెట్టడం ఇదే తొలిసారి అని అభిమానులు వెల్లడించారు.ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో శ్రీవెంకటేశ్వరా క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మించిన గేమ్ ఛేంజర్ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించాడు. రామ్ చరణ్, కియారా అద్వాణి, ఎస్.జె.సూర్య, సునీల్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 2025 జనవరి 10న విడుదల కానుంది.




# అమ్మ భయం అదే..

## మాతో ఎంత ప్రేమగా ఉండేదో.. అంతే కఠినంగా వ్యవహరించేది: శృతి హాసన్




తాము సెలెబ్రిటీల వారసులమైనా.. సాధారణ పిల్లల్లాగే పెరిగామని చెబుతున్నది శృతి హాసన్. అందుకే.. పెద్ద ఇల్లు, చుట్టూ ఎన్నో కార్లు ఉన్నా.. వాటిని చూసి తామెప్పుడూ గర్వాన్ని ప్రదర్శించేవాళ్లం కాదని అంటున్నది. అగ్ర కథానాయకుడు కమల్‌హాసన్-సారిక దంపతుల గారాలపట్టి అయిన శృతి ఇటీవల ఒక ఆన్‌లైన్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన వ్యక్తిగత జీవితం, తన బాల్యంతోపాటు తల్లిదండ్రులు నేర్పించిన విలువల గురించి చెప్పుకొచ్చింది.'చిన్నప్పటి నుంచే మా చుట్టూ క్రమశిక్షణతో కూడిన వాతావరణం ఉండేది. 'పాకెట్ మనీ' అనే కాన్సెప్ట్ మా ఇంట్లోనే లేదు. అన్నీ మేమే సంపాదించుకోవాలి. 'ఇంత పెద్ద ఇల్లు. ఇన్ని కార్లతో పిల్లలు చెడిపోతారు..' అని మా అమ్మ ఎప్పుడూ భయపడేది. అందుకే, మేమంటే ఎంత ప్రేమగా ఉండేదో.. అంతే కఠినంగా వ్యవహరించేది!' అంటూ చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా.. తన బాల్యంలో జరిగిన ఒక సరదా సంఘటననూ పంచుకున్నది.'ఎవరి బర్త్‌డే అయినా.. మా స్నేహితులంతా ఫ్యాన్సీ చాక్లెట్లు పంచేవారు. ఓసారి నా పుట్టినరోజు నాడు మాత్రం.. మా అమ్మ బెల్లం-పల్లీలతో చేసిన చిక్కీ లడ్డూలను పంపించింది. వాటిని చూసిన నా స్నేహితులంతా నవ్వుకున్నారు. 'మీ నాన్న సినిమా హీరో అని చెబుతావు కదా!? మరేంటి ఇలాంటి స్వీట్ తీసుకొచ్చావు?' అంటూ ఎగతాళి చేశారు' అని చిన్ననాటి సంగతిని పంచుకుంది శృతి హాసన్. 'ఇలాంటి సన్నివేశాలు ఎన్ని ఎదురైనా.. వాటన్నిటిలోనూ మాపై అమ్మకు ఉండే ప్రేమ, బాధ్యతే కనిపించేది!' అని అంటున్నది.ఇక చిత్రసీమలో తన ఎదుగుదలకు తండ్రి కమల్ హాసన్ పేరును ఎక్కడా వాడుకోలేదని వెల్లడించింది. 'నా ఇంటిపేరు నాకు ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన మాట వాస్తవమే! కానీ, అది కేవలం అప్పుడప్పుడూ విమానాశ్రయాలలో క్యూలైన్‌లను తప్పించుకోవడానికి మాత్రమే ఉపయోగపడేది' అని తెలిపింది. కమల్‌హాసన్ స్వీయ దర్శకత్వంలో వచ్చిన 'హేరామ్' చిత్రంలో అతిథి పాత్రతో తెరంగేట్రం చేసిన శృతి.. ఒక దశలో దక్షిణాదిలో అగ్ర కథానాయికగా వెలుగొందింది. ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తున్న 'కూలీ' చిత్రంలో రజినీకాంత్‌తో కలిసి నటిస్తున్నది.




# కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' టీజర్‌కి ముహూర్తం ఫిక్స్

'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే క సినిమాకి సీక్వెల్ తీసే పనిలో ఉన్న కిరణ్ మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు.ఇటీవల షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను న్యూ ఇయర్ కానుకగా.. జనవరి 03న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. మరోవైపు ఈ సినిమాను ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.




# విశ్వక్‌సేన్ మాస్ స్టైల్..

## లైలా నుంచి సోను మోడల్ వీడియో సాంగ్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రామ్ నారాయణ్ (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న వి,ఎస్12. లైలా టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇటీవలే విడుదల తేదీని ప్రకటిస్తూ కొత్త లుక్ కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో స్టైలిష్ గాగుల్స్‌లో డ్యుయల్ ప్యాంట్‌తో ట్రెండీగా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు.తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. నారాయణన్ రవిశంకర్, రేష్మ శ్యామ్ పాడారు. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఈ పాటను విశ్వక్ సేన్ స్వయంగా రాయడం విశేషం. ఈ మూవీని వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.లైలా తొలి గులాబి న్యూఇయర్ 2025కు రాబోతుంది. ఈ వాలెంటైన్స్ డేకు ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్ ఉండబోతుందంటూ విడుదల చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# గేమ్ చేంజర్ బడ్జెట్ మామూలుగా లేదు...

# 5 పాటల కోసం రూ.75 కోట్లు ఖర్చు

## రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా గేమ్ చేంజర్

### స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న భారీ చిత్రం

### జనవరి 10న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

### ఈ చిత్రంలోని పాటల గురించి ఆసక్తికర అంశాలు వెల్లడి




తెలుగు రాష్ట్రాల్లో గేమ్ చేంజర్ మేనియా మొదలైంది. రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా... స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ భారీ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు మరో రెండు వారాల సమయం మాత్రమే ఉండడంతో చిత్రబృందం ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. తాజాగా, గేమ్ చేంజర్ కు సంబంధించి ఆసక్తికర అంశం వెల్లడైంది. ఈ సినిమాలో 5 పాటల కోసమే ఏకంగా రూ.75 కోట్లు ఖర్చు చేశారు. ఈ పాటల ట్యూన్లు, సంగీతం, లిరిక్స్, కొరియోగ్రఫీ, విజువల్స్... ఇలా అన్నీ దేనికదే ప్రత్యేకంగా ఉండేటట్టు దర్శకుడు శంకర్ ఓ ట్రీట్ లో రూపొందించాడు. దిల్ రాజు నిర్మాణ సారథ్యంలో నిర్మాతలు ఎక్కడా ఖర్చుకు వెనుకాడకుండా ప్రతి ఫ్రేమ్ గ్రాండియర్ గా ఉండేందుకు తమవంతు సహకారం అందించారు. ఈ చిత్రంలో జరగండి అనే పాట కోసం 70 అడుగుల ఎత్తు ఉన్న కొండ... దానిపై విలేజ్ సెట్ వేసి కళ్లు చెదిరే రీతిలో 600 మంది డ్యాన్సర్లతో 8 రోజులు చిత్రీకరణ జరిపారు. ఈ పాటకు ప్రభుదేవా కొరియోగ్రఫీ అదిరిపోయింది. ఈ పాట కోసం మొదటిసారిగా పర్యావరణ హిత కాస్ట్యూమ్స్ ను వాడడం విశేషం. జనపనారతో ఈ ఎకో ఫ్రెండ్లీ కాస్ట్యూమ్స్ ను అశ్విన్-రాజేశ్ రూపొందించారు. ఇక, ఈ సినిమాలో రామ్ చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్... రా మచ్చా మచ్చా! ఈ గీతానికి బాలీవుడ్ స్టార్ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య నృత్యరీతులు సమకూర్చడం విశేషం. భారతదేశ జానపద కళకు నీరాజనం అనదగ్గ రీతిలో ఈ పాటను శంకర్ రూపొందించడం హైలైట్. ఎందుకంటే, దేశంలోని వివిధ రకాల జానపద నృత్యశైలులను ఈ పాటలో పొందుపరిచారు.ఈ సాంగ్ లో రామ్ చరణ్ పక్కన 1000 మంది జానపద కళాకారులు కనిపిస్తారు. గుస్సాడీ (ఆదిలాబాద్, తెలంగాణ), కొమ్ము కోయ, తప్పెట గుళ్లు (ఆంధ్రప్రదేశ్), ఘుమ్రా (ఒడిశా), గొరవర (కర్ణాటక), రణప (ఒడిశా), పల్కా (ఝార?ండ్), హాళక్కి (ఒక్కలిగ-కర్ణాటక), దురువా (ఒడిశా) జానపద నృత్య కళలను ఈ పాటలో చూడొచ్చు. ఈ చిత్రంలో మరో హైలైట్ ఏంటంటే... నానా హైరానా అనే డ్యూయెట్ ను ఇన్ ఫ్రారెడ్ కెమెరాతో చిత్రీకరించారు. ప్రతి ఫ్రేములో విభిన్నమైన రంగులను ఆవిష్కరించేందుకు ఈ కెమెరా సాయపడుతుంది. ప్రకృతి రమణీయతకు పుట్టినిల్లా...? అనిపించే న్యూజిలాండ్ లోని అందమైన లొకేషన్లలో రామ్ చరణ్, కియారా అద్వానీలపై ఈ పాటను షూట్ చేశారు. ఇక ధోప్ సాంగ్ ను ప్రధానంగా యువతరాన్ని లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ఇది టెక్నో పాప్-టెక్నో డ్యాన్స్ జానర్ కిందికి వస్తుంది. రామోజీ ఫిలింసిటీలోని 3 ఖరీదైన సెట్లపై ఈ పాటను 8 రోజుల పాటు చిత్రీకరించారు. ధోప్ సాంగ్ కోసం రష్యా నుంచి 100 మంది డ్యాన్సర్లను ప్రత్యేక విమానంలో హైదరాబాద్ తీసుకురావడం విశేషం.ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఐదో పాట గురించి. ఈ పాట ఇంత వరకు రిలీజ్ కాలేదు. దీన్ని థియేటర్లో వెండితెరపైనే చూడాలని, ఇది ఆడియన్స్ కు ఒక సర్ ప్రైజ్ అని చిత్రబృందం చెబుతోంది. ఈ పాటను గోదావరి బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించారట.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690